17వ వసంతంలోకి
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
అనంతపురం | శ్రీ సత్యసాయి
బుధవారం | 12 జూన్ 2024 | పేజీలు 11





## ముగిసిన టిటిసి వేసవి శిక్షణ శిబిరం..

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లా కేంద్రంలోని నంబర్ 2 ప్రభుత్వ హైస్కూల్లో గత 42 రోజులుగా నిర్వహిస్తున్న టిటిసి వేసవి శిక్షణ శిబిరం మంగళవారం ముగిసింది. ఈ శిక్షణ శిబిరంలో టైలరింగ్ ఎంబ్రాయిడరీ, డ్రాయింగ్, మ్యూజిక్, వీవింగ్ నాలుగు ట్రేడ్లలో శిక్షణతో పాటు ప్రాక్టికల్ పరీక్షలను నిర్వహించారు. థియరీ పరీక్షలు ఆగస్టు లో ఉంటాయని చీఫ్ ఇన్స్ట్రక్టర్ నవిద తెలిపారు.

## మధ్యాహ్న భోజన పథకం కార్మికులను కొనసాగించాలి : సిఐటియు డిమాండ్



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ బడుల్లో బడి పిల్లలకు మధ్యాహ్న భోజనం అందించే భోజన పథకం కార్మికులను యధావిధిగా కొనసాగించాలని సిఐటియు మహిళా ప్రతినిధులు శ్రీదేవి, నాగమ్మ, మహాదేవమ్మ డిమాండ్ చేశారు. మంగళవారం సంబంధిత వినతి పత్రాన్ని ఉరవకొండ ఉప హరిప్రసాద్ కు అందజేశారు. సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు రంగారెడ్డి వారికి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులు చాలీచాలని వేతనాలతో ప్రభుత్వం అమలు చేస్తున్న మధ్యాహ్న భోజన పథకం కింద విధులు నిర్వర్తిస్తున్నారని గుర్తు చేశారు. రాష్ట్రంలో నూతన ప్రభుత్వం ఏర్పాటు కావడంతో వారు తమను తొలగిస్తారన్న ఆందోళన వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. వారిని యధావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా మెనూ చార్జీలను పెంచాలని, భోజన పథకానికి అవసరమైన మౌలిక సౌకర్యాలు అందుబాటులో ఉంచాలని కోరారు. ఇందులో భాగంగా పనిచేస్తున్న శానిటేషన్ సిబ్బందిని, నైట్ వాచ్మెన్ లను కొనసాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజనం కార్మికులు లక్ష్మీదేవి, జయమ్మ, ఈశ్వరమ్మ, రామాంజి నమ్మ, గౌతమి, అనిత, పెద్దక్క, లలిత తదితరులు పాల్గొన్నారు.

## నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారంపై అధికారుల సమీక్ష సమావేశం



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** బెలుగుప్ప మండల కేంద్రంలోని స్థానిక వాసవి కళ్యాణ మండపం నందు నూతన ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు ప్రమాణస్వీకారంపై మంగళవారం అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో సుబ్బరాజు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ నూతన ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు బుధవారం ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని ప్రత్యక్షంగా వీక్షించుటకు ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమానికి ప్రజా ప్రతినిధులు, మండల అధికారులు, ఉపాధి హామీ సిబ్బంది, డిఆర్డిఏ సిబ్బంది పంచాయతీ కార్యదర్శులు ఈ సమావేశానికి తప్పకుండా హాజరుకావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ హరినాథ్ రావు, ఎంపీడీవో సుబ్బరాజు, డిప్యూటీ తహసిల్దార్ హుస్సేన్ పీరా, విస్తరణ అధికారి మాధవరెడ్డి, పరిపాలన అధికారి దామోదరయ్య, అసిస్టెంట్ ఇంజనీరింగ్ శివారెడ్డి, ఏపీవో సూర్య ప్రకాష్, గ్రామపంచాయతీ అధికారులు రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్డీఏ కూటమి విజయం సాధించినందుకు నెట్టికంటి ఆంజనేయస్వామికి మొక్కు చెల్లింపు



**గుంతకల్లు రూరల్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు నియోజకవర్గం ఎన్డీఏ కూటమి విజయం సాధించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయబోతున్న సందర్భంగా ప్రభుత్వం రావడానికి కృషి చేసిన బిజెపి, టిడిపి, జనసేన ఎంఆర్పిఎస్ కార్యకర్తలు ఉమ్మడిగా కసాపురం నెట్టికంటి ఆంజనేయ స్వామి దేవస్థానం నందు 101కొబ్బరికాయలు స్వామివారికి మొక్కు చెల్లించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు మణికంఠ. గంతుల లక్ష్మన్న, హనుమన్న, దేవేంద్ర, రామన్న, వెంకటేష్, కొమ్ము బన్నీ, పవర్ స్టార్ రామాంజి, నందా కొమ్మి, రవికుమార్ నందా, బోయ భాస్కర్ గుణశేఖర్ పాల్గొన్నారు.

### జగన్‌ను భ్రమలో పెట్టిన
# భజన ఉద్యోగ సంఘాలు

**ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు నల్లపల్లి విజయ్ భాస్కర్**



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** రాష్ట్రం లోని ఉద్యోగులంతా తమవైపే ఉన్నారని మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ని కొన్ని భజన ఉద్యోగ సంఘాలు భ్రమ లో పెట్టాయని ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు నల్లపల్లి విజయ్ భాస్కర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కాంట్రాక్టు మరియు అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు తమ సమస్యల పరిష్కారం కోసం ఒకవైపు పోరాటం చేస్తుంటే కొన్ని భజన ఉద్యోగ సంఘాలు ఈ పోరాటాన్ని అవకాశవాద ఉద్యమాలుగా వక్రీకరించాయని అన్నారు. సామాన్య ఉద్యోగి ప్రభుత్వ పాలసీ ల పట్ల సంతృప్తి గా ఉన్నారని, ఉద్యోగులంతా తమవైపే ఉంటారని ప్రభుత్వ భజన ఉద్యోగ సంఘాలు మాజీ ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డిని తప్పుదారి పట్టించారాని, జగన్ వీరి మాటలు విని సామాన్య ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడం లో నిర్లక్ష్యం వహించారాని అన్నారు. అదేవి ధంగా ఉద్యోగుల సమస్యలపై చర్చించడానికి నియమింపబడిన మంత్రి వర్గ ఉపసంఘం ఏనాడూ ఉద్యోగుల సమస్య లను పరిష్కరించే దిశ గా పనిచేయ లేదని, కేవలం ఛాయ్ – బిస్కెట్ సమావేశాలు గా ఉద్యోగ సంఘాలతో సమావేశాలు జరిగేవని విమర్శించారు. మంత్రి వర్గ ఉపసంఘం లోని మంత్రులు ఉద్యోగులను కనీసం ఓటర్లు గా కూడా చూడలేదని అన్నారు. ప్రభుత్వ భజన సంఘాలు, మంత్రి వర్గ ఉపసంఘం పై వ్యతిరేకత తోనే ఉద్యోగులు, ఉపాధ్యాయులు జగన్ మోహన్ రెడ్డి కి దూరం అయ్యారని అన్నారు.

## వృద్ధాశ్రమానికి వీల్ చైర్ వితరణ



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** అనంతపురం శ్రీ నగర్ కాలనీ లో ఉన్నటువంటి నూతేటి రజనీకాంత్ నాయుడు తండ్రి నూతేటి వెంకటన్న నాయుడు గత సంవత్సరం మృతి చెందారు. వారి తండ్రి జ్ఞాపకార్థం మొదటి వర్ధంతి ని పురస్కరించుకొని ఒక వీల్ చైర్ ను, వాకింగ్ స్టిక్స్ ను సాయి ట్రస్ట్ కు అందచేసారు. అదే క్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి లోని వివిధ ప్రాంతాలలో నారాయణ సేవ (అన్నదాన కార్యక్రమాన్ని) నిర్వహించారు. సాయి ట్రస్ట్ అధ్యక్షుడు విజయసాయి కుమార్ మాట్లాడుతూ ప్రస్తుత సమాజం లో కానీ పెంచి పెద్ద చేసి విద్య బుద్దులు చేపించి వారి అభ్యునతికి కృషి చేస్తున్న తల్లి తండ్రులను నిర్లక్ష్యం తెసుతున్న ఈ తరుణం లో నూతేటి రజనీకాంత్ నాయుడు వారి తండ్రి మృతి చెందినా మొదటి నెల నుండి వృద్ధాశ్రమాలను వివిధ ప్రాంతాలలో అన్నదానం చేయడం తో పాటు వారి తండ్రి జ్ఞాపకార్థం వీల్ చైర్ మొదలగునవి అందించడం అభినందనీయమని ఇలా ప్రతి ఒక్కరు కూడా వారిని చూసి స్ఫూర్తి ని పొందాలని వారు ఇచ్చినటువంటి ఈ వీల్ చీరను గొట్కూరు బెరక ఆశ్రమంలోని వృద్దురాల్కి, వాకింగ్ స్టిక్స్ అక్కడ వున్నా వృద్దులకు అందచేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకటన్న సతీమణి వెంకట లక్ష్మి, సాయి ట్రస్ట్ సభ్యులు నారాయణ నాయక్, రాఘువేంద్ర,తదితరులు పాల్గొన్నారు.

## విద్యుదాఘాతంతో కార్మికుడి మృతి



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** నగర్ని శివారుల ఆలమూరు రోడ్డులో నూతనంగా నిర్మిస్తున్న ఇంటి నిర్మాణ పనులు చేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగిలి జిల్లాలోని కూడేరు మండలం అంతర గంగా గ్రామానికి చెందిన గణేష్ అనే కార్మికుడు మృతి చెందిన సంఘటన మంగళవారం మధ్యాహ్నం చోటు చేసుకుంది. మంగళవారం ఉదయం పనికి రాగా నూతనంగా నిర్మిస్తున్న ఇంటి ఎదుట విద్యుత్ హై టెన్షన్ వైర్ వెళ్తోంది. ఉదయం నుంచి నిర్మాణ పనులు జరుగుతున్న బిల్డింగ్ సంబంధించి పైన కడ్డీలను అత్యంత జాగ్రత్తగా తీసుకెళ్తున్నారు. మధ్యాహ్నం ఒక్కసారిగా కడ్డీలు విద్యుత్ తీగకు తగలడంతో పెద్ద ఎత్తున శబ్దం వచ్చి కార్మికుడు కింద పడిపోయాడు. దీంతో గమనించిన తోటి కార్మికులు అతనిని 108 సహాయంతో అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. సంఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని మార్చురీకి తరలించారు.

## ఆశాలకు ఆరోగ్య అంశాలపై అవగాహన

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు వైద్య ఆరోగ్యశాఖ అందించే ఆరోగ్య అంశాలపై ఆశా కార్యకర్తలు పూర్తి అవగాహన కలిగి ఉండాలని వైద్యాధికారి డాక్టర్ పావని తెలిపారు. మండల పరిధిలోని రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం ఆశాడే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ పావని ఆశా కార్యకర్తలకు పలు ఆరోగ్య సంబంధిత విషయాల పట్ల అవగాహన కల్పించారు. పసిపిల్లల్లో అత్యధిక మరణాలకు కారణమైన అతిసార నివారణకు ఉపయోగించే ఓ ఆర్ ఎస్ ద్రావణం, జింక్ మాత్రల ఆవశ్యకతను వివరించారు. ఆశా కార్యకర్తలు వాడే మొబైల్ యాప్ వినియోగం పట్ల దేశానిర్దేశం చేశారు. తల్లి బిడ్డ ఎక్స్ ప్రెస్ వాహనం సద్వినియోగం చేసుకోవాలని, కిల్కారి ఫోన్ సందేశాలు గర్భిణి, బాలింతలకు చేరువ చేయుట తమ బాధ్యతగా భావించాలన్నారు. గర్భ నిర్ధారణ పరీక్షలు చేసేందుకు కావలసిన కిట్లు అందుబాటులో ఉంచుకునేందుకు అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మానసిక వైద్య నిపుణులు విశ్వనాథరెడ్డి ఆశా డే కార్యక్రమానికి హాజరయ్యారు. హాజరైన సిబ్బందికి పార్కిన్ సన్ , డౌన్ సిండ్రోమ్ అనే వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ నాగ రంగయ్య, ఆరోగ్య విద్యా బోధకులు ఎస్, ఎం డి షఫీ, సూపర్వైజర్లు స్వర్ణలత, శేఖర్, ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



## గర్భిణీ, బాలింతల ఆరోగ్య విషయాల పట్ల ఆశాల పర్యవేక్షణ ఉండాలి

**: వైద్యాధికారి డాక్టర్ తేజస్వి**



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** వజ్రకరూర్ మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని గర్భిణీ, బాలింతలు నెలవారి టీకాలు వేయిం చుకుంటున్నారా, మందుల వినియోగంలో సమయపాలన పాటిస్తున్నా రా అన్న విషయాలపై ఆశా కార్యకర్తలు కనీస పర్యవేక్షణ కలిగి ఉండాలని వైద్యాధికారి డాక్టర్ తేజస్వి తెలిపారు. నియోజకవర్గంలోని వజ్రకరూర్ మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ తేజస్వి ఆధ్వర్యంలో మంగళవారం ఆశా డే కార్యక్రమంలో భాగంగా ఆశా కార్యకర్తలకు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ ఆశాలు వారి పరిధిలోని గర్భిణీలు, బాలింతలు, గ్రామస్తులకు ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరోగ్య పథకాలు, ఆరోగ్యశాఖ అందించే వైద్య సేవల పట్ల పూర్తిస్థాయి అవగాహన పెంచాలని చెప్పారు. అదేవిధంగా వారి పరిధిలో క్షయ రోగులు, కుష్టు రోగులు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు ఉన్నట్లు గుర్తించి వైద్యశాలకు తీసుకొచ్చి వారికి వైద్య సేవలు అందించేందుకు తమ వంతు తోడ్పాటు ఇవ్వాలని గుర్తు చేశారు. గర్భిణీలు ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలు చేయించుకునేలా వారిలో అవగాహన కలిగించాలని దిశా నిర్దేశం చేశారు. గ్రామీణులకు 104, 108 వాహనాల వినియోగం గురించి వివరించి వారు వాటి సేవలు పొందేలా చూడాలన్నారు. వర్షాకాలం నేపథ్యంలో దోమల ఉధృతితో కలిగే సీజనల్ వ్యాధుల పట్ల గ్రామస్తులకు అవగాహన కల్పించాలన్నారు. వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత పాటించే విధంగా ప్రజలకు అవసరమైన సూచనలు సలహాలు ఇవ్వాలని వైద్యాధికారి డాక్టర్ తేజస్వి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి గురు ప్రసాద్, ఆరోగ్య విద్యా బోధకులు సత్యనారాయణ, హెల్త్ సూపర్వైజర్ నాగ శంకర్, సుశీలమ్మ, ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆర్‌టిఇ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలి

### పౌర సేవా సమితి ఆధ్వర్యంలో ఎంఇఓకు వినతిపత్రం అందజేత



గుంతకల్లు రూరల్, మేజర్ న్యూస్ : విద్యాహక్కు ఆర్‌టిఇ చట్టాన్ని పటిష్ఠంగా అమలు చేయాలని ఎంఇఓకు గ్రామీణ పౌర సేవా సమితి ఆధ్వర్యంలో వినతిపత్రం అందించడం జరిగింది. ఆర్‌టిఇ12(1)(సి), ప్రవేటు విద్యాసంస్థల యందు 25శాతం కోటా లో సీట్లు పొందిన విద్యార్థుల తల్లిదండ్రుల నుండి నిభందనలకు విరుద్ధంగా పీజులు వసూలు చేస్తున్న విద్యాసంస్థలను కట్టడి చేయాలనీ గ్రామీణ పౌర సేవా సమితి సభ్యులు లాల్ రెడ్డి (లీగల్ వాలెంటీర్) బాల్ రాజ్, ఈరప్ప, గొల్ల రామాంజినేయులు ఎంఇఓ దృష్టికి తీసుకెళ్లటం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అకడమిక్ విద్యాసంవత్సరం ముగిసిన తరువాత అమ్మ ఒడి డబ్బులనే ఫీజులు చెల్లించాలని ప్రభుత్వ ఆదేశాలు ఉన్నప్పటికీ, ప్రవేశ సమయంలోనే ఫీజులు కట్టాలని, ఒక వేళ ప్రభుత్వం కట్టకపోతే తల్లిదండ్రుల నుండే కడుతున్నట్లు రాయించుకోవాలని విద్యాసంస్థలు ఒత్తిడి చేస్తున్నట్లు ఎంఇఓ దృష్టికి తీసుకెళ్లటం జరిగింది.

## ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రమాణ స్వీకారం... కనేకల్ టెలి కాన్ఫరెన్స్‌లో ప్రత్యక్ష ప్రసారం



కనేకల్లు, మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ నూతన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి పదవి స్వీకార మహోత్సవం కనేకల్లు శ్రీ చిక్కనేశ్వర శ్రీ చిక్కనేశ్వర స్వామి ఫంక్షన్ హాల్ నందు నేడు బుధవారం టెలి కాన్ఫరెన్స్ ద్వారా ప్రత్యక్ష ప్రసారం ఉంటుందని ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి మండలంలోని ప్రభుత్వ ప్రజాప్రతినిధులు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని ఎంపీడీవో గూడెన్న తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీడీవో గుడెన్న మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ నూతన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేడు బుధవారం విజయవాడ కేసరపల్లి ఐటీ పార్క్ నందు ఉదయం 11.27 నిమిషాలకు ప్రమాణ స్వీకారం చేస్తారని తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కనేకల్ మండల కేంద్రం శ్రీ చిక్కనేశ్వర స్వామి ఫంక్షన్ హాల్ నందు టెలి కాన్ఫరెన్స్ ప్రత్యక్ష ప్రసారం ప్రజలకు అందుబాటులో తెచ్చామన్నారు. మండలంలోని వివిధ శాఖలకు చెందిన అధికారులు ప్రజలు ప్రజా ప్రతినిధులు పాల్గొనాలని తెలిపారు.

## ఖరీఫ్ పంట సాగుపై రైతులకు అవగాహన కార్యక్రమం



విడపనకల్లు, మేజర్ న్యూస్ : విడపనకల్లు నందు మంగళవారం ఖరీఫ్ పంట సాగుపై అవగాహన మరియు శిక్షణ కార్యక్రమంను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డిడిఏ మద్దిలేటి మాట్లాడుతూ వేరుశనగ విత్తన శుద్ధి స్ప్రింట్ విత్తన శుద్ధి చేసుకుంటే తెగులు పంటలను నివారించుకోవచ్చునని, ముందుగా రసం పీల్చే పురుగులకు గాని వేరు పురుగు కానీ నీలిమందుతో ఇమిడ క్లోప్రైడ్ మరియు క్లోరిఫెరిఫాస్ చేసిన తర్వాత ట్రికోడర్మ్ విరిడి పొడిమందుతో విత్తన శుద్ధి చేసుకోవాలన్నారు. వేరుశనగలు కొత్త రకాలైన కదిరి లేపాక్షి 1812 మరియు విశిష్ట రకాలు సాగు చేసుకుంటే మంచిది. కంది పంటలు పిఆర్‌జి 176 ఆముదం పంట లో మేలైన రకాల ఐసిఎస్-66చ ఐసిఎస్-5 మరియు జొన్న పంటలో మేలైన రకాలు ఎన్‌టిజె-5, ఎన్-15 కొర్ర పంటలో రకాలు సూర్య నంది, మహానంది, ఎస్ఐఎ-3156 రకాలు ఈ విత్తనాలు కావాలనుకున్న రైతులు రేకులకుంట పరిశోధన స్థానం నందు లభిస్తాయి. మిరప పంట పై వచ్చే నల్లి నివారణ చర్యలు గురించి తెలియజేయడం జరిగింది. ముందుగా కలుపు మొక్కలు అయినటువంటి వయ్యారి భామ లేకుండా చూసుకోవాలని, పంట లేనప్పుడు ఈ మొక్కలపై తామర పురుగులు నివసించి పంట వేసినప్పుడు పైరుపై వచ్చి రావడానికి ఆస్కారం ఉంటుంది. కావున ఈ వయ్యారి భామ పొలము గట్టలపైన లేకుండా చూసుకోవాలని వేప చెక్క మరియు వేప నూనె ద్వారా కూడా కొంతవరకు మొదట్లోనే నివారించుకోవచ్చు. స్థాయి దాటిన తర్వాత మాత్రమే క్రిమి సంహారక మందులు వాడి నివారించుకోవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో డిడిఎ మద్దిలేటి, ఎడిఎ శైలజ కుమారి, ఏవో శ్రీనివాసులు, మండల వ్యవసాయ అధికారి పెన్నయ్య, వ్యవసాయ విస్తరణ అధికారి ప్రసాద్ రైతు భరోసా సిబ్బంది మరియు రైతులు పాల్గొనడం జరిగినది.

## డెంగ్యూతో ఏ చిన్నారి మరణం సంభవించరాదు

- పక్కాగా ఫ్రైడే డ్రైడే నిర్వహించాలి
- జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్



**అనంతపురం,మేజర్ న్యూస్ :** జిల్లాలో డెంగ్యూ వ్యాధితో ఒక్క చిన్నారి మరణం సంభవించరాదని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఆదేశించారు. మంగళవారం అనంతపురం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో మలేరియ కార్యాచరణ ప్రణాళిక మరియు డెంగ్యూ జ్వరంపై సంబంధిత శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జూన్ నెల ప్రపంచ మలేరియా నెల అని, రోజువారీగా క్యాలెండర్ సిద్ధం చేసి వివరాలు అందించాలని, క్యాలెండర్ ప్రకారం అన్ని పనులు చేపట్టాలన్నారు. జిల్లాలో ఈ సీజన్ లో చిన్నారులు ఎవరు డెంగ్యూతో చనిపోరాదని, చిన్నారుల జీవితంపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. డిఎంహెచ్ఓ, డిసిహెచ్ఎస్, జిల్లా మలేరియా అధికారి, ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ అందరూ కలిసికట్టుగా పనిచేసి మలేరియ, డెంగ్యూ వ్యాధులను అరికట్టాలన్నారు. ఎవరికైనా డెంగ్యూ వ్యాధి సోకినా తక్షణమే చికిత్స అందించాలని, మానవతా దృక్పథంతో ఆలోచించి 100 శాతం చికిత్సను పక్కాగా అందించాలన్నారు. ప్రైవేట్ హాస్పిటల్స్ తో కూడా వాట్సాప్ గ్రూప్ ఏర్పాటు చేసుకొని ఎక్కడైనా వ్యాధి లక్షణాలు కనిపించిన వెంటనే చికిత్స అందించేలా చిత్తశుద్ధితో పనిచేయాలని డిఎంహెచ్ఓ, డిసిహెచ్ఎస్ లకు సూచించారు. విస్తృతస్థాయిలో ఫ్రైడే డ్రైడే కార్యక్రమాలు చేపట్టాలని, ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని తాను కూడా తనిఖీ చేయడం జరుగుతుందన్నారు. ఇంతకుముందు కేసులు వచ్చిన ప్రాంతాల్లో అధికారులు పర్యటించాలని, అక్కడ మలేరియ, డెంగ్యూ వ్యాధులపై విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు. దోమలను అరికట్టాలంటే మానవ ప్రయత్నం పకడ్బందీగా చేపట్టాలన్నారు. లార్వా స్టేజి నుంచి దోమలను అరికట్టడం చేయాలన్నారు. ఫాగింగ్, ఫ్రైడే డ్రైడే యాక్టివిటీలు, ఆయిల్ బాల్స్ వేయడం, అవగాహన కార్యక్రమాలు చేపట్టడం, తదితర అంశాలపై వివరణాత్మకంగా కార్యచరణ ప్రణాళిక తయారు చేయాలన్నారు. ఐఈసి యాక్టివిటీలను చేపట్టాలని, వచ్చే శనివారం ఆల్ ఇండియా రేడియో కార్యక్రమంలో ఫోన్ ఇన్ లైవ్ కార్యక్రమం నిర్వహించి వ్యాధులపై ప్రజలతో మాట్లాడాలని జిల్లా మలేరియా అధికారికి సూచించారు. ఈ సమావేశంలో నగర పాలక సంస్థ కమిషనర్ మేఘ స్వరూప్, జిల్లా పరిషత్ సీఈవో వైఖోమ్ నిదియా దేవి, అసిస్టెంట్ కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న, డిఎఫ్ఓ వినీత్ కుమార్, డిఎంహెచ్ఓ డా. ఈబి.దేవి, డిసిహెచ్ఎస్ పాల్ డా. రవికుమార్, జిల్లా ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్ డా. కిరణ్ కుమార్ రెడ్డి, జిల్లా మలేరియా అధికారి ఓబులు, ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. వెంకటేశ్వరరావు, మున్సిపల్ ఆర్డీ పివివిఎస్.మూర్తి, ఐసిడిఎస్ పిడి శ్రీదేవి, సోషల్ వెల్ఫేర్ జెడి మధుసూదన్, డీఈవో వరలక్ష్మి, కలెక్టరేట్ ఏవో అంజన్ బాబు, డ్వామా పిడి వేణుగోపాల్ రెడ్డి, మెప్మా పిడి విజయలక్ష్మి, ఏపీఎంఐపి పిడి ఫిరోజ్ ఖాన్, బీసీ వెల్ఫేర్ డిడి కుష్బూ కొఠారి, వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్ లు, తదితరులు పాల్గొన్నారు.

## తాగునీటి సరఫరా కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించాలి

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** గ్రామీణ తాగునీటి సరఫరా పథకం కింద విధులు నిర్వర్తించే కార్మికులకు గత ఏడు నెలల కాలంగా వేతనాలు చెల్లించకపోవడంతో తమ కుటుంబ పోషణ భారంగా మారిందని, తక్షణమే పెండింగ్ వేతనాలు చెల్లించే విధంగా చర్యలు చేపట్టాలని గ్రామీణ తాగునీటి సరఫరా పథకం కార్మికులు శ్రీనివాసులు, మల్లికార్జున డిమాండ్ చేశారు. మంగళవారం సంబంధిత వినతి పత్రాన్ని కార్మికులు డిఈఈ అంజుమన్ సుప్రీన్‌కు అందజేశారు. గుత్తేదారు తమకు రావలసిన వేతనాలను ఏడు నెలల కాలంగా చెల్లించకపోవడంతో తాము తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే వేతనాలు చెల్లించే విధంగా గుత్తేదారులు ఆదేశించాలని డి ఈ ఈ అంజుమన్ సుప్రీన్ ను కోరారు. పెండింగ్ వేతనాలతో పాటు ఇ.పి.ఎఫ్, ఇ.ఎస్.ఐ బకాయిలు చెల్లించాలన్నారు. నెలవారి వేతనాలు, ఇతరత్రా పెండింగ్ బకాయిలు బ్యాంకుల ద్వారా చెల్లింపులు జరగాలని కోరారు. ప్రమాద బీమా అమలు చేయాలని, ఆస్కాబ్ లోనికి విలీనం చేయాలని, ప్రతి ఒక్క కార్మికునికి గుర్తింపు కార్డు ఇవ్వాలని కార్మికులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉమాపతి, బాబు, ఎర్ర లింగప్ప, రమేష్ బాబు పాల్గొన్నారు.

## రక్తదానం చేయండి... మరికొందరికి జీవితాన్ని బహుమతిగా ఇవ్వండి

**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** మంగళవారం గుంతకల్లు పట్టణంలోని గవర్నమెంట్ హాస్పిటల్ నందు డెలివరీకు వచ్చిన లత అనే పేషెంట్ కు లెజెండ్ బ్లడ్ ఆర్గనైజేషన్ ఓ పాజిటివ్ రక్తం ఇప్పించడం జరిగింది. ఓ పాజిటివ్ రక్తం అవసరం కాగా లెజెండ్ అధ్యక్షుడు రంజాన్‌ను సంప్రదించగా రక్తదాత లెజెండ్ బ్లడ్ ఆర్గనైజేషన్ ముఖ్య సభ్యుడు ఓ పాజిటివ్ రక్తదాత యాక్సిస్ బ్యాంక్ అగ్రికల్చర్ రికవరీ ఆఫీసర్ మల్లికార్జునకు సమాచారం ఇవ్వగా వెంటనే స్పందించి గుంతకల్లు గవర్నమెంట్ బ్లడ్ బ్యాంక్ కి వచ్చి రక్తదానం చేశాడు. సకాలంలో స్పందించిన ఓ పాజిటివ్ మల్లికార్జునకు మా లెజెండ్ బ్లడ్ ఆర్గనైజేషన్ తరపున ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో లెజెండ్ అధ్యక్షుడు రంజాన్, మహమ్మద్ రఫీ, కార్పెంటర్ బషీర్, ఖాజావలి, మురళి మోహన్, జియో ఖాజావలి, వాల్మీకి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.





## చంద్రబాబు ప్రమాణ స్వీకారానికి బయలుదేరిన అర్బన్ నియోజకవర్గ నాయకులు

### ఎమ్మెల్యే దగ్గుపాటి ఆధ్వర్యంలో ప్రత్యేక బస్సులు

### అనంతపురం నుంచి విజయవాడ తరలిన నాయకులు

అనంతపురం విద్య మేజర్ న్యూస్ :

టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు నాల్గవసారి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయనున్న నేపథ్యంలో అనంతపురం అర్బన్ నియోజకవర్గానికి చెందిన నాయకులు పెద్ద ఎత్తున విజయవాడ తరలి వెళ్లారు. అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆధ్వర్యంలో ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేశారు. తెలుగుదేశం పార్టీ నాయకుడు గంగారామ్ జెండా ఊపి బస్సు యాత్రను ప్రారంభించారు. అర్బన్ టిడిపి కార్యాలయం నుంచి నాయకులు బస్సులో విజయవాడకు బయలుదేరారు. టిడిపి జెండాలు పట్టుకొని ప్రతి ఒక్కరూ జై చంద్రబాబు జై దగ్గుపాటి అనే నినాదాలతో హోరెత్తించారు. గత ఐదేళ్ల కల నెరవేరబోతోందని ఈ సందర్భంగా టిడిపి నాయకులు అన్నారు. రాష్ట్ర అభివృద్ధి, నియోజకవర్గ అభివృద్ధి ఒక్క తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమన్నారు. ఐదేళ్లలో అన్ని రంగాల్లో వెనుకబడ్డ ఆంధ్రప్రదేశ్ను అభివృద్ధి పథంలో నడిపించే శక్తి సామర్థ్యాలు ఒక చంద్రబాబుకు మాత్రమే ఉన్నాయన్నారు.




ఏపీటీఎఫ్ నెల్లూరు జిల్లా శాఖ ఆత్మీయ సమ్మేళన సభ కార్యక్రమంలో ప్రసంగిస్తున్న ఏపిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోనంకి అశోక్ కుమార్.

● అనంతపురం విద్య మేజర్ న్యూస్

# వైద్య ఆరోగ్య శాఖకు నిర్లక్ష్యం పట్టదా...

**వీటిలో లక్షల విలువ చేసే, ప్రజలకు ఉపయోగపడే మందులు ఎన్నో...**

**గత కొన్ని నెలల ముందు మాత్రమే గడువు ముగిసిన మందులు ఎన్నో...**

**వైద్య ఆరోగ్యశాఖలో ఏమి జరుగుతోంది...**

**జిల్లా ఉన్నతాధికారులకు పట్టదా....**



# ఎందుకీ.. నిర్లక్ష్యం

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్,**

నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఉన్న త్వరిత చికిత్స కేంద్రంలో నిలువ చేసిన ఆ మందుల సంగతేంటి... బ్లాక్ మార్కెట్కు తరలించేందుకు అక్కడ డంపు చేశారా... లేక పేదలకు వాటిని అందించామని దొంగ లెక్కలు చూపి అక్కడ దాచి పెట్టారా అనేది ప్రస్తుతం ప్రశ్నార్థకంగా మారింది. వీటికి సంబంధించి అధికార యంత్రాంగం ఎలాంటి తప్పుదవను జిల్లా ఉన్నతాధికారులకు పట్టించింది అనేది జిల్లా వ్యప్తంగా కొనసాగుతున్న చర్చ...... దీనికి సంబంధించి ఉన్నతాధికారులు జిల్లాకు చెందిన ఉన్నత అధికారులను సైతం తప్పుదోవ పట్టించేలా మొత్తం వ్యవహారాన్ని నడిపించారా అనేది ప్రస్తుతం ప్రశ్నార్థకంగా మారింది.

అత్యంత విలువ గల వాయిల్స్ నిరుపయోగంగా ఎలా మారాయి. ఈ ఏడాది మార్చ్ ఆఖరికి వాటి గడువు ముగిసిన నేపథ్యంలో అవి జిల్లా త్వరిత చికిత్స కేంద్రానికి ఎలా చేరాయి అనేది ప్రస్తుతం అంతుచిక్కని ప్రశ్నగా మారింది. దీనికి సంబంధించి కనీసం ఏ అధికారి కూడా మంగళవారం స్పందించకపోవడంపై అనేక అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. వీటిని బ్లాక్ మార్కెట్కు తరలించాలని ఉద్దేశంతో అక్కడ డంపు చేసి అక్కడి నుంచి ఎక్కడికి తరలించేందుకు పన్నాగం పన్నారనేది అర్థం కాకుండా మారింది.

దీనికి తోడు వచ్చే ఏడాది డిసెంబర్ నాటికి కొన్ని మందుల గడువు ముగియనుంది దీంతో ఆయా మందులను ఇప్పటివరకు కనీసం పరిశీలించకుండా ఎలాంటి నివేదికలు సమర్పించకుండా అధికార యంత్రాంగం నోటి మీద వేలు వేసుకుని ఉందంటే దీని వెనుక ఉన్న ఆ బడ ఉన్నతాధికారి ఎవరు అనేది ఇప్పటివరకు అర్థం కాకుండా మారింది. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ పరిధిలో వాటిని జిల్లాలోని వివిధ ప్రాంతాలలో నూతనంగా ఏర్పాటు చేసిన విలేజ్ హెల్త్ క్లినిక్స్ కు అందించకుండా అడ్డుగోడ వేసిన ఆ అధికారి ఎవరు అనేది ప్రస్తుతం ప్రశ్నగా మారింది. వీటిని ఎవరి కనుసన్నలలో లేకుండా కుట్టు చప్పుడు కాకుండా అక్కడ నిలువ ఉంచిన ఆ అధికారి వ్యవహారంపై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.






## వైద్య ఆరోగ్యశాఖలో అలజడి

జిల్లా వైద్య ఆరోగ్యశాఖలో ఒక్కసారిగా అలజడి మొదలైంది. డంపు చేసిన మందుల వ్యవహారం బయటపడడంతో జిల్లా వైద్య ఆరోగ్య శాఖలో ఒక్కసారిగా అలజడి మొదలైంది. ఏళ్ల తరబడి డంపు చేసిన వ్యవహారం బయటికి రావడంతో ఆయా శాఖలకు సంబంధించిన అధికారులు ప్రస్తుతం సందిగ్ధంలో పడ్డారు. ఈ వ్యవహారం బయటికి రాకుండా గుట్టుచప్పుడు కాకుండా సాగుతున్న నేపథ్యంలో ఏ విధమైన చర్యలు చేపట్టాలని వారు ఎత్తుకు పైఎత్తులు వేస్తున్నారు. లక్షల విలువ చేసే మందులను ఇలా బొగ్గిపాలు చేసిన ఆ అధికారుల వ్యవహారంపై అనేక అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. నిత్యం పర్యవేక్షణ అత్యంత రద్దీగా ఉండే జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఎలాంటి భయం లేకుండా భద్రపరచడంపై అనేక అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. వీటి వ్యవహారం కాస్త ఉన్నతాధికారుల కనుసన్నాలలోనే సాగిందంటూ పెద్ద ఎత్తున ఆరోపణలు వినిపిస్తున్నాయి. పెద్ద సంఖ్యలో ఈ వ్యవహారంలో నగదు చేతులు మారిందని దీంతో వాటిని అక్కడి నుంచి ఇతర ప్రాంతాలకు తరలించేందుకు ఇలా వ్యవహారాన్ని నడిపినట్లు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఈ అంశానికి సంబంధించి మరిన్ని వివరాలు మరో కథనంలో వివరిద్దాం.

# పవన్ కళ్యాణ్ కలిసిన జనసేన జయరామిరెడ్డి

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లా జనసేన పార్టీ ఉపాధ్యక్షుడు లాయర్ కుంటిమద్ది జయరాంరెడ్డి జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ను మంగళవారం మర్యాద పూర్వకంగా కలిశారు. మంగళగిరిలోని జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతపురం జిల్లాలోని పరిస్థితులను పవన్ కళ్యాణ్ కు వివరించారు.



# జీవో నెంబర్ 117 రద్దు చేయాలి..

**మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలి..**

**సీఎం చంద్రబాబుకు : యూవ వ్యవస్థాపక అధ్యక్షులు, హిందీ సేవాసదన్ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి షేక్ గైబువల్లి వినతి..**



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** గత ప్రభుత్వంలో విడుదల చేసిన జి.వో.నెం. 117 రాష్ట్రంలో పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజల పిల్లలకు నాణ్యమైన విద్య అందించడంలో శాపంగా మారిందని ప్రస్తుతం పాఠశాలలో ఉపాధ్యాయులకు ఈ జి.వో. వలన అధిక పనిభారం వుండటం వలన విద్యార్థులకు సరైన న్యాయం చేసే పరిస్థితి లేదని కాబట్టి ఎన్నికల సమయంలో హామీలో భాగంగా ముఖ్యమంత్రి హెరీదాలో డిఎస్సీ నోటిఫికేషన్ మీద మొదటి సంతకం చేయబోతున్న నారా చంద్రబాబు నాయుడు జి.వో.నెం.117ను రద్దు చేసి తద్వార ఏర్పడే ఖాళీలను డిఎస్సీ ద్వార పోస్తులు భర్తీ చేసే విధంగా అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని యూత్ ఎడ్యుకేషన్ ఎంప్లాయిమెంట్ అండ్ వెల్ఫేర్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు, హిందీ సేవాసదన్ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి షేక్ గైబువల్లి పత్రికాముఖంగా విన్నవించారు. ఈ సందర్భంగా షేక్ గైబువల్లి మాట్లాడుతూ.. జి.వో.నెం.117ను రద్దు చేయడం వలన సర్వీసులో వుండే ఉపాధ్యాయులకు పనిభారం తగ్గడం, విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు డిఎస్సీ కోసం గత ఐదు సంవత్సరాలుగా వేచి చూస్తున్న నిరుద్యోగ ఉపాధ్యాయులకు న్యాయం చేసిన వారవుతారని తెలిపారు.

# అక్షరాలతో లక్షల వ్యాపారమా..

## లక్షలాది రూపాయలు ఫీజులు వసూలు చేస్తున్న కార్పొరేట్ విద్యాసంస్థలు

**పాఠశాల పేరుతో ముద్రించిన పుస్తకాలు అమ్ముతున్న కార్పొరేట్ విద్యాసంస్థలు**

**ఆధారాలతో సహా అందచేసిన ఇంతవరకు పట్టించుకోని జిల్లా విద్యాశాఖ అధికారులు**

**అనుమతులు లేకుండా నడుపుతున్న కార్పొరేట్ విద్యాసంస్థల పైన చర్యలు తీసుకోవాలి..**

**ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో డీఈఓ కార్యాలయం దగ్గర ధర్నా**

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా అనుమతులు లేకుండా నడుపుతున్న కార్పొరేట్ విద్యాసంస్థలపైన చర్యలు తీసుకోవాలని ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో డీఈఓ కార్యాలయం దగ్గర ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుల్లాయిస్వామి ఎన్ఎస్ యుఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యనమల నరేష్ ఏఐఎస్బి జిల్లా ప్రధాన కార్యదర్శి పృధ్వి విఎన్ఐవి రాష్ట్ర కార్యదర్శి వినోద్ మాట్లాడుతూ.. జిల్లాలో కార్పొరేట్ విద్యాసంస్థలు ఇప్పటికే విద్యా సంవత్సరం ప్రారంభం కాకముందే అడ్మిషన్లు క్లోజ్ అని బోర్డులు ఏర్పాటు చేశారన్నారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పాఠశాల పేర్లతో ముద్రించిన పుస్తకాలు అమ్మకూడదని నిబంధన ఉన్న కార్పొరేట్ విద్యాసంస్థలు నిబంధనలు తుంగలో తొక్కుతూ తరగతికి 11వేల నుంచి 15000 వరకు పుస్తకాలతో వ్యాపారం చేస్తున్నారని మండిపడ్డారు. జిల్లాలో కార్పొరేట్ విద్యాసంస్థలు రెండు మూడు



బ్రాంచ్లకు పర్మిషన్ తెచ్చుకొని ఏడు ఎనిమిది బ్రాంచ్లో నడుపుతున్న జిల్లా విద్యాశాఖ అధికారులు కనీసం ఆ విద్యా సంస్థల పైన కన్నెత్తి కూడా చూడడం లేదని పేర్కొన్నారు. సీబీఎస్సీ పేరుతో అనుమతులు లేకుండా లక్షల రూపాయలు ఫీజులు వసూలు చేస్తున్నారని జిల్లా విద్యాశాఖ అధికారులకు తెలియజేసిన వాటి పైన చర్యలు తీసుకోవడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. కార్పొరేట్ విద్యాసంస్థలలో వివిధ రకాల కోర్సుల పేర్లతో టెక్నో ఒలంపియాడ్ సి బ్యాచ్ ఐకాన్ ఐపిఎల్ అంటూ వివిధ రకాల పేర్లు ఏర్పాటు చేసుకొని ఒక్కొక్క కోర్స్ కు ఒక్కొక్క ఫీజుతో లక్షల దోపిడీ చేస్తున్న కార్పొరేట్ విద్యాసంస్థల పైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా జిల్లా విద్యాశాఖ అధికారులు స్పందించి ముందస్తు అడ్మిషన్లు చేస్తున్న కార్పొరేట్ విద్యాసంస్థల పైన అక్రమంగా పాఠ్యపుస్తకాల అమ్ముతున్న విద్యాసంస్థల పైన అనుమతులు లేకుండా సీబీఎస్ఈ పేరుతో నడుపుతున్న కార్పొరేట్ విద్యాసంస్థల పైన చర్యలు తీసుకోకపోతే ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలకు శ్రీకారం చుడతామని ఈ సందర్భంగా హెచ్చరించారు..ఈ కార్యక్రమంలో ఐక్య విద్యార్థి సంఘాల నాయకులు ఓబులేష్ మంజు ఉమామహేష్ వంశీ హరికృష్ణ విశ్వనాథ్ హర్ష రారాజు విశ్వనాథ్ ఆనంద్ పవన్ కార్తిక్ హుసేన్ అరుణ్ తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

**మారుమూల వాసికి**

# ఆల్ ఇండియా గోల్డ్ మెడల్

## మండల వాసిని వరించిన పురస్కారం

**కుందుర్పి, మేజర్ న్యూస్ :**

మండల పరిధిలోని మాయదార్లపల్లి గ్రామానికి చెందిన రోహిత్ (రాధాస్వామి స్కూల్ పూర్వపు విద్యార్థి)కు ఆల్ ఇండియా గోల్డ్ మెడల్ పురస్కారం దక్కింది. రెస్లింగ్ 18వ ఆల్ ఇండియా నేషనల్ ఛాంపియన్ షిప్ 2024పోటీలో క్రీడాకారుడు రోహిత్ కుమార్ కు గోల్డ్ మెడల్ దక్కింది. రోహిత్ గోల్డ్ మెడల్ సాదించడంపట్ల రోహిత్ తల్లిదండ్రులు, రాధాస్వామి విద్యాలయం కరస్పాండెంట్ టి.రాజు మరియు పలువురు



మండల ప్రజలు రోహిత్కు అభినందనలు తెలియజేశారు.

## కేంద్ర మంత్రులను కలిసిన బిజెపి కిసాన్ మోర్చా ఆర్గానిక్ సెల్ స్టేట్ కన్వీనర్ చింతా శరత్ కుమార్ రెడ్డి

కదిరి, మేజర్ న్యూస్ : 2024 సార్వత్రిక ఎన్నికలలో తెలుగు రాష్ట్రాల నుంచి ఎంపీలుగా గెలిచిన కేంద్ర మంత్రివర్గంలో మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేసిన జి కిషన్ రెడ్డి , బండి సంజయ్ కుమార్ , భూపతి రాజు శ్రీనివాస్ వర్మ గార్లను ఢిల్లీలో బిజెపి కిసాన్ మోర్చా ఆర్గానిక్ సెల్ స్టేట్ కన్వీనర్ చింతా శరత్ కుమార్ రెడ్డి కలిసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. రాబోయే రోజుల్లో ఆంధ్రప్రదేశ్ ప్రాధాన్యత ఇచ్చి వ్యవసాయానికి మరియు రైతాండానికి అధిక నిధులు కేంద్రం నుంచి తీసుకొచ్చే విధంగా చూడాలని కోరడం జరిగింది. మీరుతో పాటు అమడగూరు మండల అధ్యక్షుడు ఇందుకూరి సురేందర్ రెడ్డి పాల్గొన్నారు.



## జేఎన్టీయూ ఎంసీఏ ఫలితాలు విడుదల..

అనంతపురం విద్య, మేజర్ న్యూస్ : జవహర్ లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యా లయం ఇంజినీరింగ్ కళాశాలలో మే 2024లో నిర్వహించిన ఎంసీఏ నాలుగవ సెమిస్టర్ (ఆర్ 20) రెగ్యులర్, సప్లిమెంటరీ పరీక్షలను నిర్వహించారు. ఈ పరీక్షలలో 98 వచ్చిందని వాటి సంబంధించిన పలితాలను మంగళవారం విడుదల చేసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య యస్. వి. సత్యనారాయణ తెలిపారు. విద్యార్థులు వారి పరీక్ష ఫలితాల కోసం కళాశాల అకాడిమిక్ సెక్షన్ ను సంప్రదించాలని ప్రినిపాల్ ఆచార్య యస్.వి. సత్య నారాయణ తెలిపారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఆచార్య ఇ. అరుణ కాంతి, డిప్యూటి కంట్రోలర్ అఫ్ ఎక్సామినేషన్స్ డాక్టర్ డి. విష్ణు వర్ధన్, హెచ్ఓడిలు డాక్టర్ కెయఫ్.భారతి, డాక్టర్ యం.రామశేఖరరెడ్డి, డాక్టర్ కళ్యాణి రాదా, అజిత పాల్గొన్నారు.



## ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకార ప్రాంగణం పరిశీలించిన దేగల



శింగనమల,మేజర్ న్యూస్ : టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు నాలుగవసారి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయబోతున్న సందర్భంగా విజయవాడలోని గన్నవరం సమీపాన జరుగు భారీ బహిరంగ సభ ప్రమాణ స్వీకారోత్సవం కార్యక్రమ ఏర్పాట్లను టిడిపి నేతలు పరిశీలించినట్లు దేగల కృష్ణమూర్తి తెలియజేశారు.జాతీయ పంచాయతీరాజ్ ఛాంబర్ అధ్యక్షులు వైవిబి రాజేంద్రప్రసాద్, టీడీ జనార్దన్‌లను అనంతపురం టిడిపి జిల్లా అధికార ప్రతినిధి మరియు రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ కార్య నిర్వాహక కార్యదర్శి దేగల కృష్ణమూర్తి గౌరవ ప్రదంగా కలిసి బొకే శాలువా మొమెంటు తో సన్మానించారు.ఈకార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ఇస్మాయిల్, అనంతపురం టిఎన్టీయుసి అధికార ప్రతినిధి నిట్టూరి శివాజీ పాల్గొన్నారు.

## భాస్కర్ ఫెర్టిలైజర్ తనిఖీ..

శింగనమల,మేజర్ న్యూస్ : శింగనమల మండలం లోలూరు క్రాస్ వద్ద ఉన్న భాస్కర్ ఫెర్టిలైజర్ ఎరువుల తయారీ కేంద్రాన్ని జిల్లా వ్యవసాయ అధికారిణి ఉమా మహేశ్వరమ్మ ఆకస్మికంగా తనిఖీ చేసినట్లు శింగనమల మండల వ్యవసాయ అధికారి అన్వేష్ కుమార్ తెలియజేశారు.లైసెన్స్ ,రా మెటీరీయల్ రిజిష్టర్ ,స్టాక్ రిజిష్టర్ ,సేల్స్ ,ల్యాబ్ రిజిష్టర్ ,ల్యాబ్ తయారీ మెషినరీ మరియు గోడాన్ ని తనిఖీ చేశారు.ఎరువుల తయారీకి సంబంధించి ప్రతి నెల స్టాక్ రిపోర్ట్ తప్పకుండా ఉన్నత అధికారులకు పంపాలని ఆదేశించారు.ఈకార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు వెంకటరాముడు,జిల్లా వ్యవసాయ అధికారి కార్యాలయ సిబ్బంది అయిన టెక్నికల్ ఏఓ బాలా నాయక్, మండల వ్యవసాయ అధికారి అన్వేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# నేడు రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం

- ప్రత్యక్ష ప్రసారం కోసం అన్ని ఏర్పాట్లు చేపట్టాలి
- ముఖ్యమైన కట్టడాలకు విద్యుత్ దీపాలతో అలంకరణ చేయాలి
- జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి



అనంతపురం మేజర్ న్యూస్ : సాధారణ ఎన్నికల అనంతరం ఈనెల 12వ తేదీన ఎన్డీఏ కూటమి ప్రభుత్వం నుంచి రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకార కార్యక్రమం గన్నవరం వద్ద కేసరిపల్లెలోని ఐటి టవర్ వద్ద నిర్వహించ నున్నారు. ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారం చేసేందుకోసం జిల్లాలో అన్ని ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, అధికారులను ఆదేశించారు. మంగళ వారం అనంతపురం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నుంచి ఎంపిడిఓలు, డిఆర్డిఏ, మెప్మా, ఏపీఎస్ ఆర్టీసీ అధికారులు, సిబ్బందితో రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రమాణస్వీకారోత్సవ కార్యక్రమంకు సంబంధించి ప్రత్యక్ష ప్రసారంపై జిల్లా కలెక్టర్ జూమ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నూతన రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రమాణస్వీకారం కార్యక్రమం ప్రత్యక్ష ప్రసారం (లైవ్ స్ట్రీమింగ్ ) కోసం జిల్లాలో అన్ని ఏర్పాట్లు చేపట్టాలన్నారు. జిల్లాలో గుర్తించిన 45 ప్రాంతాల్లో ప్రమాణ స్వీకారం కార్యక్రమం ప్రత్యక్ష ప్రసారం కోసం ఏర్పాట్లు చేయాలన్నారు. జిల్లాలోని కలెక్టరేట్, టవర్ క్లాక్, ఫ్లై ఓవర్ బ్రిడ్జి, కార్పొరేషన్, మున్సిపల్ కార్యాలయా లు, ఇతర ముఖ్యమైన కట్టడాలకు విద్యుత్ దీపాలతో అలంకరణ చేయాల న్నారు. అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనం నుంచి బుధవారం ఉదయం 11 గంటలకు రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రమాణస్వీ కారం ప్రత్యక్ష ప్రసారం కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, ఇతర జిల్లా అధికారులు పాల్గొనడం జరుగుతుందన్నారు.

ఇందుకోసం అని ఏర్పాట్లు వెంటనే పూర్తి చేయాలన్నారు.రాష్ట్ర ముఖ్య మంత్రి ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో పాల్గొ నేందుకు జిల్లా నుంచి నియోజకవర్గానికి నాలుగు చొప్పున 32 బస్సులను ఏర్పాటు చేయగా, బస్సులో వెళ్తున్న వారిని క్షేమంగా తీసుకెళ్లి పార్కింగ్ స్థలం చేరుకుని మళ్ళీ తీసుకురావాలని, ఇందుకోసం నియమించిన ఇన్చార్జిలు జాగ్రత్త చర్యలు తీసుకోవాల న్నారు. బస్సులో పాసులు ఉన్న వారిని అనుమతిం చాలని, వారికి ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. ఈ సమావేశంలో నగర పాలక సంస్థ కమిషనర్ మేఘ స్వరూప్, జిల్లా పరిషత్ సీఈవో వైఖోమ్ నిదియా దేవి, అసిస్టెంట్ కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న, డిఆర్డిఏ పిడి నరసింహారెడ్డి, మెప్మా పీడీ విజయలక్ష్మి, ఏపీఎస్ఆర్టీసీ ఆర్ఎం సుమంత్, తదితరులు పాల్గొన్నారు.

# పోలీసు శాఖకు అందించిన సేవలు ఎన్నటికీ గుర్తుంటాయి

- శేష జీవితం సుఖసంతోషాలతో గడపండి... ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోండి
- పోలీసు సిబ్బంది పదవీ విరమణ సన్మాన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా ఎస్పీ గౌతమిశాలి





అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : సుదీర్ఘంగా పనిచేసి ప్రజలకు మీరు అందించిన సేవలు పోలీసుశాఖ ఎన్నటికీ మరువదని జిల్లా ఎస్పీ గౌతమిశాలి పేర్కొన్నారు. జిల్లాలో ఇటీవల 9 మంది పదవీ విరమణ చేశారు. వీరిలో ఈరోజు ఏడుగురికి జిల్లా ఎస్పీ గారి చేతుల మీదుగా స్థానిక పోలీసు కాన్ఫరెన్స్ హాలులో సన్మానం చేశారు. పదవీ విరమణ పొందిన ఎస్సై వెంకటాచలపతి, ఏఎస్సైలు నాగరాజు, సయ్యద్ ఇబ్రహీం, జనార్ధన్, ఏఆర్ఎస్సై ఖాదర్ బాషా, శంకర్ నాయక్, హెడ్ కానిస్టేబుల్ గౌస్ పీరాల దంపతులను ఎస్పీ పూలమాలలు, సాలువాలతో సత్కరించారు. ఈసందర్భంగా ఎస్పీ ముఖ్య అతిథిగా పాల్గొని ముందుగా ... పదవీ విరమణ చేసిన సిబ్బంది క్షేమ సమాచారాలు అడగటంతో పాటు పిల్లలు ఎంత మంది, వారి ఏమి చేస్తున్నారు. తదితర వివరాలు తెలుసుకున్నారు. పదవీ విరమణ అనేది అందరికీ తప్పదని...ఎలాంటి రిమార్క్స్ లేకుండా నాలుగు దశాబ్దాలు పని చేయడం విశేషమని ఎస్పీ అభినందించారు. శేష జీవితం సుఖసంతోషాలతో గడపండి... ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఫెన్షన్ ద్వారా వచ్చే సొమ్ముతో మీ అవసరాలకు ఖర్చు పెట్టుకోవాలన్నారు. మీకు ఇంకా ప్రభుత్వం నుండీ అందాల్సిన ప్రయోజనాలు గానీ, పెన్షన్ విషయంలో గానీ ఏవైనా ఇబ్బందులు ఉంటే తన దృష్టికి తీసుకురావాలన్నారు. వెంటనే పరిష్కారమయ్యేలా కృషి చేస్తానన్నారు. ఈకార్యక్రమంలో అదనపు ఎస్పీ ఆర్.విజయభాస్కర్ రెడ్డి, ఏ.ఆర్ డీఎస్పీ మునిరాజ, ఆర్ ఐ లు రెడ్డెప్పరెడ్డి, మధు, ఆర్ ఎస్ ఐ వెంకటేశ్వర్లు, జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోక్ నాథ్, జాఫర్, గాండ్ల హరినాథ్, శ్రీనివాసులనాయుడు, లక్ష్మినారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ శ్రేణులు ప్రత్యేక పూజలు

### - 101 టెంకాయలు చెల్లింపు

నల్లచెరువు, మేజర్ న్యూస్ : సార్వత్రిక ఎన్నికల ఫలి తాలు అనంతరం కదిరి నియోజకవర్గ వాల్మీకి సంఘం అధ్యక్షుడు తలారి చలపతి ఆధ్వర్యంలో వారి కుటుంబ సభ్యులుతో కలిసి ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పాలపాటీదిన్నె శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి. 101 టెంకాయలు సమర్పించారు.వారు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో టీడిపి అధికారం లోకి రావడం తో పాటు కదిరి ఎమ్మెల్యే గా కంది కుంట వెంకట ప్రసాద్, అనంతపురం ఎంపీ గా అంబికా లక్ష్మి నారా యణ విజయంకై మొక్కు కున్నామని, ఆ దేవుడు దయతో మా కోరిక నెరవేరిన సంధ ర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు తో పాటు 101 టెంకాయ లు కొట్టడం జరిగిందని, రాబోవు రోజుల్లో ఇరువురు ఇంకా ఉన్న త పదవులును అధి ష్టించాలని కోరారు. కార్యక్రమంలోతలమర్ల వాండ్ల పల్లి సర్పంచ్ జొన్న హర్షవర్ధన్ నాయుడు, నాసున రసిం హులు, వాల్మీకి సేవాదళ్ రాష్ట్ర యువ త అధ్యక్షుడు తలారి మంజునాథ్, తనకల్లు యువత అధ్యక్షుడు కావిడి ప్రవీణ్. హరి, మాజీఎంపీటీసీ శ్రీనివా సులు, వినోద్, వేణు, సిద్దు, నరేష్, యువ నాయకులు రాంప్రసాద్, ప్రసాద్, శ్రీరాములు కార్యకర్తలు పాల్గొ న్నారు.



# బాల్య వివాహాల వల్ల అనర్థాలే అధికంగా ఉంటాయి - ఆర్డీవో




ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : బాల్య వివాహాల వల్ల అనర్థాలే అధికంగా ఉంటాయని బాల్య వివాహాల రహిత రెవెన్యూ డివిజన్ గా ధర్మవరం మార్చుకోవాలని ఆర్డీఓ వెంకట శివరామిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆర్డీవో సమావేశ భవనంలో ధర్మవరం మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాల్య వివాహాల నిరోధక చట్టం, బాల్యవివాహాల నియమ నిబంధనలు, బాలలపై లైంగిక దాడుల నిరోధక చట్టం పై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ అవగాహన సదస్సుకు మున్సిపల్ పరిధిలో ఉన్న వార్డు అడ్మిన్లు వార్డ్ వీఆర్వోలు మహిళా పోలీసులకు, రూరల్ పంచాయతీలో ఉన్న పంచాయతీ కార్యదర్శులకు, వీఆర్వోలకు అవగాహన కల్పించారు. అనంతరం ఆర్డీఓ వెంకట శివరామిరెడ్డి మాట్లాడుతూ బాల్య వివాహాలు నిలుపుదల చేయాల్సిన బాధ్యత జిల్లా స్థాయి నుంచి గ్రామస్థాయి వరకు ఉందని, ఇందుకు అధికారుల యొక్క కృషి కూడా ఎంతో అవసరమని తెలిపారు. బాల్య వివాహాల నిరోధించడం అన్ని ప్రభుత్వ విభాగాల బాధ్యత అని తెలిపారు. ప్రతి ఒక్కరూ బాల్యవివాహాలను నిలుపుదల చేయడంలో తమ వంతు కృషి చేయాలని తెలిపారు. అమ్మాయి చదువు ఇంటికి వెలుగు అని, బాలిక చదువుకుంటే ఆ కుటుంబం అంతా మంచి వెలుగులో ఉంటుందని తెలిపారు. బాలల హక్కులను కాపాడుతూ, బాలల అభివృద్ధికి, మనం ప్రతి ఒక్కరూ తోడ్పాటును అందించాలని తెలిపారు. అంతేకాకుండా అధికారులందరినీ గ్రూపులుగా విభజించి బాల్యవివాహాల వల్ల జరిగే అనర్థాలు, బాల్యవివాహాలను నిలుపుదల చేయడంలో తీసుకోవలసిన జాగ్రత్తలపై కూడా గ్రూప్ ప్రజెంటేషన్ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ లక్ష్మి, డిసిపిఓ మహేష్, పరిరక్షణ అధికారులు నాగలక్ష్మి, ఎక్స్టెన్షన్ అధికారులు శాంతి కుమారి, కౌసల్య, ధర్మవరం తో పాటు జిల్లా బాలల పరిరక్షణ సమితి సిబ్బంది ఐసీడీఎస్ ప్రాజెక్టు సూపర్వైజర్లు, మున్సిపాలిటీ పరిధిలోని సచివాలయ సిబ్బంది రూరల్ పరిధిలోని సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఈఏపీసెట్ ఫలితాల్లో వాసవి బాలికల జూనియర్ కళాశాల విద్యార్థిని ప్రతిభ

ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : ఈఏపీ సెట్ ఫలితాలలో పట్టణంలోని వాసవి బాలికల జూనియర్ కళాశాల విద్యార్థిని పం చాంగం సుప్రియ ఎంసెట్ ఫలితాలలో 2702 వా ర్యాంకును సాధించి అవురా అనిపించింది. వాసవి కళాశాల ప్రిన్సిపాల్ ఈశ్వరయ్య కరెస్పాండెంట్ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ



పట్టణంలోని బ్రాహ్మణ వీధికి చెందిన సుబ్రహ్మణ్యం, వీణారాణి దంపతుల కుమార్తె వాసవి బాలికల జూనియర్ కళాశాలలో కూడా చదువులో కూడా అత్యంత ప్రతిభ కనపరచడం జరిగిందని తెలిపారు. అనంతరం సుప్రియ కు ఇంతటి ర్యాంకు సాధించినందుకు శుభాకాంక్షలు తో పాటు మిఠాయిని తినిపించారు. ఈ ర్యాంకు రావడానికి కృషిచేసిన అధ్యాపక బృందానికి వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం సుప్రియ మాట్లాడుతూ తాను ఉత్తమ ఇంజనీర్ కావడమే లక్ష్యంగా తాను చదువును కొనసాగిస్తున్నానని తెలిపారు. మొత్తం మీద ఒక బ్రాహ్మణ కులములో ఈ ర్యాంకు రావడం పట్ల బ్రాహ్మణ సంఘం కూడా ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు శివశంకర్, అధ్యాపక, సిబ్బంది, తోటి విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## సీఎం చంద్రబాబు ప్రమాణ స్వీకారానికి బయలుదేరిన తెలుగుదేశం నాయకులు



చిలమత్తూరు, మేజర్ న్యూస్ : శ్రీ సత్య సాయి జిల్లా చిల్మత్తూరు మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు తెలుగుదేశం పార్టీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 12 వ తేదీన ప్రమాణ స్వీకారం మహోత్సవానికి మండల వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు మంగళవారం బయలుదేరి వెళ్లారు. మండలంలోని సీనియర్ నాయకులు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, అభిమానులు హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ నాయకత్వం వర్ధిల్లాలి అంటూ, చంద్రబాబు నాయకత్వం వర్ధిల్లాలి అంటూ పెద్ద ఎత్తున ఉల్లాసంగా, ఉత్సాహంగా బయలుదేరి వెళ్లారు.

## ప్రధానమంత్రి మోడీ చిత్ర పటాలు పంపిణీ

చిలమత్తూరు, మేజర్ న్యూస్ : బీజేపీ జిల్లా అధ్యక్షుడు జియం శేఖర్ ఆదేశాల మేరకు చిలమత్తూరు మండల కేంద్రంలో అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో మంగళవారం భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటాన్ని మండల బీజేపీ నాయకులు పంపిణీ చేశారు. ఈ మేరకు మండల అధ్యక్షుడు హరిప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ నరేంద్ర మోడీ మూడో సారీ ప్రధాన మంత్రి కావడంతో ప్రభుత్వ కార్యాలయాల్లో నరేంద్ర మోడీ చిత్రపటాన్ని ఉంచాలని అధికారులకు తెలియజేశారు. అనంతరం అధికారులకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు హరిప్రసాద్ రెడ్డి, జనరల్ సెక్రెటరి వెంకట్, లక్ష్మీనారాయణ, యువ మోర్చా అధ్యక్షుడు సంతోష్ కుమార్ రెడ్డి, మహిళా మోర్చా అధ్యక్షురాలు వరలక్ష్మి, ఓబీసి మోర్చా అధ్యక్షుడు కోడూరు శ్రీనివాసులు, ఉపాధ్యాక్షులు ఏ శ్రీనివాసులు, బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.



## రోడ్డుపై గుంతలపై మట్టి వేయించిన ఉమర్ ఖాన్



గోరంట్ల, మేజర్ న్యూస్ : తెలుగుదేశం పార్టీ మైనార్టీ యువ నాయకుడు ఉమర్ ఖాన్ రోడ్డుపై ఏర్పడిన గుంతలను మట్టి వేయించడం జరిగింది. రావికుంట నుండి మస్టాండ్ వరకు నూతన రోడ్డు వేయడానికి ఆర్అండ్బి వారు డివైడర్ను ఏర్పాటు చేసి అర్ధాంతరంగా రోడ్డును వేయకుండా వదిలివేయడం జరిగింది. ఇటీవల కురిసిన వర్షాలకు రోడ్డుకిరువైపులా గుంతలు ఏర్పడి పాదచారులకు ఇబ్బందులు కలగడంతో గుర్తించిన ఉమర్ ఖాన్ జేసిబి సహాయంతో గుంతలను పూడ్చివేయించారు. ఇతని సేవా దృక్పతికి పలువురు ఆయనను అభినందించారు. గతంలో కూడా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించి సమాజసేవకుడిగా ఉమర్ ఖాన్ గుర్తింపు పొందినారు.

## జనసేన ఘన విజయం పట్ల శుభాకాంక్షలు తెలిపిన చిలకం మధుసూదన్ రెడ్డి



ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయ ముఖచిత్రములో మునిపెన్నడూ లేని విధంగా జనసేన పార్టీ ఇరవై ఒక్క సీట్లకు గాను 21 సీట్లు నూరు శాతంతో స్ట్రైక్ రేట్ తో ఘనవిజయం సాధించడం పట్ల జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి స్వయంగా మంగళగిరికి వెళ్లి, అక్కడ జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో పవన్ కళ్యాణ్ ను కలిసి జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం చిలక మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ ఇన్ని సంవత్సరాల చరిత్రలో పోటీ చేసిన సీట్లలో నూరు శాతం విజయం సాధించడం పవన్ కళ్యాణ్ కి సాధ్యమైందని, రాజకీయ చరిత్రలో ఇది ఒక కీలకమని తెలిపారు. ఈ ఐదు సంవత్సరాలలో రాష్ట్రం అభివృద్ధి దిశలో నడిపేందుకు పవన్ కళ్యాణ్ విశేష కృషి చేయడం జరుగుతుందని, రాష్ట్ర ప్రజల మన్ననలు తప్పక పొందుతారని తెలిపారు. అనంతరం జనసేన అధినేత పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్నటువంటి జనసేన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు శ్రేయోభిలాషులు అందరూ కలిసి కష్టాన్ని కూడా లెక్క చేయకుండా ఇంతటి మెజార్టీ ఇవ్వడం నేను మరచిపోలేని ఘటన అని వారు వర్ణించారు. అనంతరం చిలకం మధుసూదన్ రెడ్డి కూడా శుభాకాంక్షలు తెలియజేశారు.

## గ్రౌండ్ ఏర్పాట్లను పరిశీలించిన అధికారులు, టిడిపి శ్రేణులు

ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఈనెల 12వ తేదీ నారా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం చేయనున్న సందర్భంగా పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో ఎల్ఈడి స్క్రీన్ ఏర్పాట్ల ను ఆర్డిఓ వెంకట శివరామిరెడ్డి, మున్సిపల్ కమిషనర్ రామ్కుమార్ తో పాటు టిడిపి శ్రేణులు పరిశీలించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఏర్పాట్లను నిర్వహించడం జరుగుతుందని ఆర్డిఓ తెలిపారు. అనంతరం టిడిపి రాష్ట్ర కార్యదర్శి గోనుగుంట్ల విజయ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని గొప్ప విజయాన్ని ఎన్డీఏ కూటమి సాధించిందని, ఈ విజయం ఒక మలుపురాణి ఘటన అని తెలిపారు. నారా చంద్రబాబు నాయుడు గత ఐదు సంవత్సరాలుగా రాష్ట్ర ప్రజల కోసం, వారి కష్టాలను తీర్చేందుకు, చివరకు జైలు కూడా వెళ్లడం జరిగిందని, గత ప్రభుత్వ హయాంలో చంద్రబాబునాయుని మానసికంగా హింసించినా కూడా, రాష్ట్ర ప్రజల కోసం ఎదురించి గొప్ప విజయాన్ని సాధించడం జరిగిందన్నారు. అటువంటి నారా చంద్రబాబునాయుడు యొక్క ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారములు ఈ క్రీడా మైదానంలో ఏర్పాటు చేయడం మాకెంతో సంతోషంగా ఉందని తెలిపారు. కావున నియోజకవర్గ ప్రజలు, అభిమానులు, శ్రేయోభిలాషులు, అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మహేష్ చౌదరి, ఎల్. నరేంద్ర చౌదరి, ఫణికుమార్, నాగూరు హుస్సేన్, తలారి చంద్రమోహన్ బాబు, రాంపురం శీన, గంగారపు రవి, మేకల రామాంజనేయులు, వాల్మీకి, అశోక్, పురుషోత్తం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా గంగమ్మ జాతర



తనకల్లు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని కొక్కంటి గ్రామంలో తెలుగుదేశం పార్టీ నాయకులు వైవీ మధు కర్ నాయుడు గిరిధర్ నాయుడు, దినకర్ నాయుడు ఆధ్వర్యం లో గంగమ్మ జాతర ఘనం నిర్వహించారు. గంగమ్మ దేవతకి ప్రత్యేక పూజలు నిర్వ హించి యువకులు గ్రామస్తులు కేరింతల తో ఆనంద ఉత్సా హంతో చాందిని బండి ఊరేగింపు నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో వైవీ దినకర్ నాయుడు, మధుకర్ నాయు డు, గిరిధర్ నాయుడు, టిఎన్ఎస్ నాయకుడు సయ్యద్ మహబూబ్ బాషా, ప్రశాంత్ కుమా ర్ నాయుడు, జగదీష్ కుమార్ నాయుడు, గ్రామ ప్రజలు తదిత రులు పాల్గొన్నారు.

## ప్రమాణ స్వీకారానికి భారీగా తరలిన ఎన్డీఏ శ్రేణులు



ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : అమరావతి సమీపం లోని గన్నవరం వద్ద అత్యంత ప్రతిష్టాత్మ కంగా నిర్వహిస్తున్న నూతన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారానికి మండల నుండి భారీ ఎత్తున ఎన్డీఏ కూటమి శ్రేణులు తరలి వెళ్లారు. రాష్ట్ర భవిష్యత్తు, ప్రజా సంక్షేమం, ప్రజారాజక పాలన ఎన్డీఏ కూటమి తోనే సాధ్యమని భావించిన ఆంధ్ర ఓటర్లు ఎన్డీఏ కూట మికి అత్యధిక మెజార్టీ అందించారన్నారు. పాలనాధక్షుడు భవి ష్యత్తు అవసరాలను గుర్తించి భవిషత్ ప్రణాళికలు రూపొం దించే విజ్ఞత దూర దృష్టి కలిగిన ముఖ్య మంత్రి చంద్ర బాబు నాయుడు సారథ్యం లోని కూటమి ప్రభు త్వం ప్రజలు నమ్మ కంతో అప్పగించిన బాధ్యతను త్రికరణ శుద్ధితో అమలు చేస్తుందన్నారు. రాను న్న ఐదు సంవత్సరా లలో అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో రాష్ట్రాన్ని ముందువరు సలో ఉంచడానికి కూటమి ప్రభుత్వం పలు విప్లవాత్మక చర్యలు ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తుందన్నారు. ఇతర రాష్ట్రాలకు స్ఫూర్తిదా యకంగా రాష్ట్రాన్ని నిలపడం జరుగుతుం దన్నారు. అన్ని సామా జిక వర్గాలకు మంత్రి వర్గంలో ప్రాధాన్యత కల్పిస్తుంది అన్నారు. అన్ని వర్గాల ప్రజల ఆకాంక్షలు నెరవేర్చడా నికి ప్రత్యేక ప్రణాళికలు రూపొందించి అమలు చేయడం జరుగుతుం దన్నారు. మండలం లోని ప్రతి గ్రామం నుండి ఎన్డీఏ కూటమి నాయకులు, కార్య కర్తలు, అభిమానులు ప్రమాణ స్వీకారాన్ని తిలకించడానికి ఉత్సాహంగా బయలుదేరి వెళ్లారు.

సీఎం చంద్రబాబు ప్రమాణ స్వీకారానికి బయలుదేరిన టిడిపి నాయకులు

శింగనమల,మేజర్ న్యూస్ : తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు గన్నవరంలో ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసే కార్యక్రమానికి శింగనమల మండలం నుంచి తెలుగుదేశం పార్టీ నాయకులు వందలాదిగా తరలి వెళ్లారు.తమ నాయకుడు చంద్రబాబు సీఎంగా ప్రమాణ స్వీకారాన్ని తమ కండ్లారా చూడాలని తామంతా తరలి వెలుతున్నట్లు టిడిపి నాయకులు తెలియజేశారు.తమ నియోజకవర్గ శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ఆదేశాల మేరకు నియోజకవర్గంలోని టిడిపి నాయకులు,కార్యకర్తలు వేలాదిగా తరలి వెలుతున్నామని వారు తెలియజేశారు.

## చంద్రబాబు ప్రమాణ స్వీకారం కార్యక్రమానికి తరలిన టిడిపి నాయకులు

తనకల్లు, మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి, జన సేన, బిజెపి కూటమి ఘన విజయం సాధించి నేడు గన్న వరంలో నూతన ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారోత్సవానికి మంగళవారం మండలం లోని తెలుగుదేశం పార్టీ నాయకులు కార్య కర్తలు తరలి వెళ్లారు. కార్యక్రమంలో తెలు గుదేశం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి నాగేందర్ ప్రసాద్, తెలుగు యువత మండలాధ్యక్షుడు కావిడి ప్రవీణ్ కుమార్, దామోదర, కుళ్లా యప్ప, శ్రీనివాసులు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్య కర్తలు పాల్గొన్నారు.




# విస్తృతంగా మొక్కల పెంపకం చేపట్టాలి

**- జిల్లాలో పచ్చదనం సంతరించుకునేలా మొక్కల పెంపకం**

**- ప్రజలు పెద్ద ఎత్తున భాగస్వామ్యం కావాలి**

**- జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి**



అనంతపురం మేజర్ న్యూస్: వర్షాకాలం నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా చెట్లు, మొక్కల పెంపకం చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ అధికారులను ఆదేశించారు. మంగళ వారం అనంతపురం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో మొక్కల పెంపకంపై వివిధ శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ చెట్లు, మొక్కల పెంపకం కోసం డీఎఫ్ఓ, సోషల్ ఫారెస్ట్రీ, బీసీ వెల్ఫేర్, సోషల్ వెల్ఫేర్, ఐసిడిఎస్, డిఈఓ, ఉపాధి హామీ, తదితర శాఖల పరిధిలో కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలన్నారు. జిల్లాలో పచ్చదనం సంతరించుకునేలా మొక్కల పెంపకం చేపట్టాలన్నారు. 30 రకాల చెట్లను నాటేలా దృష్టి పెట్టాలని, ఒకే వీధిలో ఒకే విధమైన చెట్లు ఉండాలని, ఇప్పుడున్న చెట్ల మధ్య ఒకే రకమైన చెట్లు నాటాల న్నారు. జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలలో వ్యక్తిగతమైన శ్రద్ధ పెట్టి పార్కులలో, ఇతర చోట్ల మొక్కల పెంపకం చేపట్టేలా చూడాలన్నారు. మొక్కల పెంపకంలో స్వచ్ఛంద సంస్థలను గుర్తించి భాగస్వామ్యం చేయాలన్నారు. భవిష్యత్తును గుర్తుపెట్టుకుని మొక్కల పెంపకం విస్తృతంగా చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. ఏ వీధికి ఏ రకమైన చెట్లు నాటాలి అనేది గుర్తించాలని, ప్రతి మూడు మీటర్లకు ఒక చెట్టు ఉండేలా చూడాలని, ఎక్కడైనా చెట్లు తుంచేస్తే చర్యలు తీసుకోవాల న్నారు. నగరంలో అశోక్ నగర్, రాంనగర్ 80 ఫీట్ రోడ్, జెఎన్టియు రోడ్, ఆర్టీవో ఆఫీస్ రోడ్, గౌరవ గార్డెన్, తదితర ప్రాంతాలను గుర్తించి మొక్కలను నాటాలన్నారు. నాటిన మొక్కలను సంరక్షించడం అత్యంత ముఖ్యమైనదని, మొక్కలకు ట్రీ గార్డులను ఏర్పాటు చేయాలన్నారు. 5, 6 అడుగుల మొక్కలను నాటడం చేయాలని, మొక్కల సంరక్షణ కోసం వార్డు స్థాయి అధికారులను నియమించా లన్నారు. ఒక్కొక్క మొక్కనాటి ఒక్కొక్కరికి దత్తత ఇవ్వాలని, ఇంటి వద్దకు వెళ్లి మొక్కలు నాటేటప్పుడు ఆ ఇంటి వారిచేత ప్రమాణపత్రం తీసుకోవాలన్నారు. ప్రజలు కూడా మొక్కల పెంపకంలో భాగస్వామ్యం కావాలని, ఈ విషయమై క్షేత్రస్థాయిలో పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు.బీసీ వెల్ఫేర్, సోషల్ వెల్ఫేర్, విద్యా శాఖల పరిధిలోని విద్యాసంస్థల్లో విరివిగా మొక్కలు పెంపకం చేపట్టాలని, ఇందుకోసం కార్యాచరణ ప్రణాళిక రూపొందించా లన్నారు. చెట్టుకు చెట్టుకు మధ్య ఖాళీ స్థలం ఉండేలా చూసుకోవాలని, ప్లాంటేషన్ కు జియో ట్యాగ్ ఏర్పాటు చేయాలన్నారు. ఎవరైతే మొక్కలు బాగా నాటుతారో వారికి అవార్డు అందిస్తామన్నారు. మొక్క లు నాటి వాటికి రోజు నీరు పోయాలన్నారు. కలెక్టరేట్లో కూడా మొక్కలను పెంచాలని, ఒక్కోమొక్కకు ఒక కలెక్టరేట్ సిబ్బందికి అడాప్ట్ ఇవ్వాలన్నారు. అవెన్యూ ప్లాంటేషన్ చేశాక పక్కనున్న పిచ్చి మొక్కలను తొలగించాలన్నారు. అధికారులంతా ప్రత్యేక దృష్టి సారించి మొక్కల పెంపకం కోసం డీటెయిల్ యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని ఆదేశిం చారు. చరిత్ర సృష్టించేలా మొక్కల పెంపకం చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో నగర పాలక సంస్థ కమిషనర్ మేఘ స్వరూప్, జిల్లా పరిషత్ సీఈవో వైఖోమ్ నిదియా దేవి, అసిస్టెంట్ కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న, డిఎఫ్ఓ వినీత్ కుమార్, మున్సిపల్ ఆర్డీ పివివిఎస్.మూర్తి, ఐసిడిఎస్ పిడి శ్రీదేవి, సోషల్ వెల్ఫేర్ జెడి మధుసూదన్, డీఈవో వరలక్ష్మి, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, డిసిహెచ్ఎస్ పాల్ డా.రవి కుమార్, జిల్లా ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్ డా. కిరణ్ కుమార్ రెడ్డి, కలెక్టరేట్ ఏవో అంజన్ బాబు, డీఆర్డీఏ పిడి నరసింహా రెడ్డి, డ్వామా పిడి వేణుగోపాల్ రెడ్డి, మెప్మా పిడి విజయలక్ష్మి, ఏపీఎంఐపి పిడి ఫిరోజ్ ఖాన్, ఏపీఎస్ఆర్టీసీ ఆర్ఎం సుమంత్, బీసీ వెల్ఫేర్ డిడి కుష్బూ కొఠారి, వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్ లు, తదితరులు పాల్గొన్నారు.

# సివిల్ సప్లయి హమాలీలకు ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలి

**- హమాలీలకు వెంటనే వేతనాలు చెల్లించాలి**



కదిరి టౌన్, మేజర్ న్యూస్: ప్రభుత్వ స్టాక్ పాయింట్ల సివిల్ సప్ల యి హమాలీలకు ఈఎస్ఐ సౌకర్యాన్ని కల్పించాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఈ ఎస్ వెంకటేష్ డిమాం డ్ చేశారు. మంగళ వారం కదిరి ప్రాంతం లో ముదిగుబ్బ, కదిరి, గండ్లపెంట, తనకల్లు, ఓడిసి మండలాల్లో ఉన్న స్టాక్ పాయింట్ల హమాలీల సాధారణ సమావేశం కదిరి స్టాక్ పాయింట్ నందు నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడుతూ సివిల్ సప్లై హమాలీ లకు గత 3 నెలలుగా డీలర్స్ నుంచి వస్తున్న కూలి చెల్లింపులో నిర్లక్ష్య ధోరణి జరు గుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. వీటిని అధిగమించి పిఎఫ్ కు సంబంధించి ఆరు ఏడు సంవత్సరాలుగా పనిచేసిన హమాలీల పేర్లను వెంటనే లిస్ట్ లోకి ఎక్కించాలని డిమాండ్ చేశారు. శ్రీ సత్య సాయి జిల్లా లోని 12 స్టాక్ పాయిం ట్లలో 200 మందికి పైగా ఉన్న హమాలీలు అనేక సవత్సరాలాగా పనిచేస్తున్నారు. గతం లో డీలర్స్ ద్వారా కూ లి చెల్లించేవారు. 12 స్టాక్ పాయింట్ లో దాదాపు 60 మంది హమాలీలకు పి ఎఫ్ లో పేర్లు నమోదు చేయాల్సి ఉందన్నా రు. ఇప్పటికే అనేక రూపాల్లో అధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. నిత్యం తాగడానికి మంచినీరు ఇవ్వాలని నిబంధన ఉన్నప్పటికీ వాటిని కూడా అమలు చేయ కుండా నిర్లక్ష్యంగా కొంతమంది అధికా రులు వ్యవహరిస్తు న్నారు. స్వీపర్, వాచ్మెన్ లకు సుమారు 7 నెలల నుంచి జీతా లు ఇవ్వకపోతే వారు ఎలా పనిచేస్తారు అన్నారు. కొత్తగా ఏర్పడిన ప్రభుత్వం అయినా అమాలీల పట్ల సానుకూలంగా సమస్యలన్నిటిని పరిష్కరించాలని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సిఐ టియు జిల్లా ఉపా ధ్యక్షులు జివెల్ నరసిం హులు, కదిరి పట్టణ కార్యదర్శి జగన్, సివిల్ సప్లై వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజు, మేస్త్రీలు ఫక్రుద్దీన్, కొండయ్య, కిష్ట, సూరి, వెంకట రమణ, శివ నారాయ ణస్వామి తదితరులు పాల్గొన్నారు.

# బీడు భూములను సాగు భూమిగా చేయుటక అవగాహన



తనకల్లు, మేజర్ న్యూస్ : మండలం పరిధిలో నీ మల్రెడ్డిపల్లి గ్రామ పంచాయతీలోని గౌ ల్లపల్లి, జనజాగ్రతి సంస్థ సహకారంతో జన జాగృతి ఎఫ్ ఇ ఎస్. రెడ్స్, వాసన్ సంస్థల యొక్క గ్రామ స్థాయిలో పనిచేసే సి ఆర్ పి లకు. గూగుల్ మ్యాప్స్ ద్వారా ఈ పి ఆర్ ఏ రైతుల భాగ స్వామ్యంతో ఎలా చేయాలో శిక్షణా కార్య క్రమం వాసన్ సమస్త సహకారంతో ఏర్పా టు చేయడం జరిగింది. ఈ సందర్భంగా వాసన్ సంస్థ, జనజాగృతి టీం సభ్యులు మాట్లా డుతూ గూగుల్ మ్యాప్ లో బీడు భూములను గుర్తించి వాట్ ఇస్ స్థితిగతు లను అధ్యయనం చేసి పంటలను సాగు చేయడానికి రైతులకు ప్రోత్సాహకాలు అందిస్తూ రైతు ఆర్థిక పరిస్థితులను మెరుగు పరచడానికి ఎలాంటి ఉపయోగాలు ఉంటాయో వివరిం చడం జరిగింది. రైతు లతో కలసి గూగుల్ మ్యాప్ నందు రైతు వారిగా భూములు భూములను గుర్తించి వాటి స్థితిగతులను తెలుసుకోవడం జరిగింది. ఈ కార్య క్రమంలో వాసన్ సంస్థ సిబ్బంది రామమో హన్, చంద్ర శేఖర్, అర్, అక్బర్ జాన జాగృతి సంస్థ శ్రీనివా సులు రెడ్డి, చంద్ర మోహన్, హరీష్ కుమార్, వైష్ణవి, గరుడప్ప గ్రామ ప్రజలు రైతులు పాల్గొన్నారు.

# పోలీసు సిబ్బంది సంక్షేమం కోసం సమిష్టిగా పని చేద్దాం..

## – జిల్లా ఎస్పీ గౌతమిశాలి

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : జిల్లా పోలీసు సిబ్బంది సంక్షేమం కోసం సమిష్టిగా పని చేద్దామని జిల్లా ఎస్పీ గౌతమిశాలి సూచించారు. స్థానిక పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో ఈరోజు ఎస్పీ గారు పోలీసు అధికారులతో వెల్ఫేర్ కమిటీ మీటింగ్ నిర్వహించారు. ప్రస్తుతం జిల్లాలో పోలీసు సిబ్బంది, వారి కుటుంబ సభ్యుల సంక్షేమం కోసం అమలు చేస్తున్న కార్యక్రమాల నిర్వహణపై సమీక్ష చేశారు. ఆరోగ్యం, విద్య, విధులు, తదితర అంశాల పరంగా చేపట్టాల్సిన సంక్షేమ చర్యలను అందర్ని సమన్వయం చేసుకుని ముందుకెళ్లాలన్నారు. ఈసమావేశంలో అదనపు ఎస్పీ ఆర్ విజయ భాస్కర్ రెడ్డి, ఏ.ఆర్ డీఎస్పీ మునిరాజు, ఆర్ ఐ లు రెడ్డెప్పరెడ్డి, మధు, జిల్లా పోలీసు కార్యాలయం పరిపాలనాధికారి శంకర్, బి సూపరింటెండెంట్ ప్రసాద్, ఎస్పీ సిసి ఆంజనేయ ప్రసాద్, ఆర్ ఎస్ ఐ వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు. జిల్లా పోలీసుశాఖ ఆధ్వర్యంలో




అమలవుతున్న వివిధ సంక్షేమ కార్యక్రమాలను ఎస్పీ గారు పరిశీలించారు. పోలీస్ పెట్రోల్ బంకు, జిమ్, నర్సరీ, సిపిసి క్యాంటీన్, మహిళా బ్యారక్, శ్రీ కోదండ రామాలయం కళ్యాణ మండపం, దర్గా, షాదీ ఖానా, చర్చి, ఇండోర్ స్టేడియం మరియు పోలీస్ కాంప్లెక్స్ లోని డార్మెటరీ, కన్వెన్షన్ హాలులను సందర్శించి అవి ఎలా అమలవుతున్నాయో అధికారులను అడిగి తెలుసుకున్నారు.

జనం కోసమే సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116







## చంద్రబాబు ప్రమాణ స్వీకారానికి తరలిన టిడిపి నాయకులు

రొద్దం, మేజర్ న్యూస్ : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి గా ప్రమాణ స్వీకార కార్యక్రమానికి రొద్దం నుండి టిడిపి నాయకులు, కార్యకర్తలు మంగళ వారం బయలు దేరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ చంద్ర శేఖర్, చెన్నకేశవులు, దాసరి రామంజి, ఎస్ అక్బర్, తదితరులు పాల్గొన్నారు.

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
పెనుకొండ ఇన్‌చార్జ్, పెనుకొండ టౌన్,
పెనుకొండ రూరల్, పరిగి

















# ఎస్సీ,ఎస్టీ సంక్షేమ పథకాలను పునరుద్దరించాలి

**ఎస్సీ,ఎస్టీ గెజిటెడ్ అధికారుల సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి వివిఎం రవిశంకర్**



అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : ఎస్సీ,ఎస్టీ ప్రజలకు గత ప్రభుత్వం రద్దు చేసిన సంక్షేమ పథకాలన్నింటిని రాష్ట్రంలో కొత్తగా ఏర్పడిన ఎన్డీఏ ప్రభుత్వం పునరుద్ధరించాలని ఎస్సీ,ఎస్టీ గెజిటెడ్ అధికారుల సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి వివిఎం రవిశంకర్ డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక ఎన్జీవో కార్యాలయంలో ఆయన అసోసియేషన్ గౌరవ సలహాదారు కృష్ణమూర్తి, జిల్లా ఉపాధ్యక్షులు శంకరయ్య తో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలో చారిత్రాత్మక విజయం సాధించి అధికారం చేపట్టబోతున్న ఎన్డీఏ కూటమికి, నాలుగవసారి రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయబోతున్న నారా చంద్రబాబు నాయుడుకి అసోసియేషన్ తరపున శుభాకాంక్షలు తెలియజేశారు. నూతనంగా ఏర్పడే ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు. ఎస్సీ, ఎస్టీ రిజర్వుడ్ నియోజకవర్గాల్లో కూడా కూటమి అభ్యర్థులను ప్రజలు అత్యధిక మెజార్టీతో గెలిపించాలని తెలిపారు. వీటిని దృష్టిలో పెట్టుకొని నూతన ప్రభుత్వం గత ప్రభుత్వంలో ఎస్సీ ఎస్టీలకు రద్దు చేసిన స్వయం ఉపాధి సబ్సిడీ రుణాలు , భూమి కొనుగోలు పథకం, బెస్ట్ అవైలబుల్ స్కూల్స్, తదితర పథకాలన్నిటిని పునరుద్ధరించి వారి అభివృద్ధికి తోడ్పాటు అందించాలని కోరారు. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను ఈ వర్గాల ప్రజల సంక్షేమం, అభివృద్ధికి ఖర్చు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. బడ్జెట్లో కూడా ఎస్సీ ,ఎస్టీ ప్రజల జనాభా ప్రాతిపదికన నిధులు కేటాయించాలని, అప్పుడే ఎస్సీ ,ఎస్టీ సబ్ ప్లాన్ లక్ష్యం నెరవేరుతుందని ఆయన తెలిపారు. ఎస్సీ ,ఎస్టీ ఉద్యోగులు అనేక సంవత్సరాలుగా పదోన్నతులలో అన్యాయం జరగకుండా, సీనియార్టీ, మెరిట్ ఆధారంగా రిజర్వేషన్లు, పదోన్నతులు కల్పించాలని నూతన ప్రభుత్వాన్ని ఆయన కోరారు.

## అనారోగ్యంతో పాడి ఆవు మృతి



గాండ్లపెంట, మేజర్ న్యూస్: మండలంలోని కటారుపల్లి క్రాస్ గ్రా మం నందు మంగళ వారం రైతు కటకం చిన్న ఓబులరెడ్డికి చెందిన గర్భిణీ ఆవు అనారోగ్యంతో మృతి చెందింది. ఈ సందర్భం గా రైతు చిన్న ఓబుల రెడ్డి మాట్లాడుతూ గత వారం రోజుల నుండి అనారోగ్యం కారణంగా ఆవు బాధపడుతూ మంగళవారం మృతి చెందిందని, సంబం ధిత పశువైద్యాధి కారులు సకాలంలో స్పందించి మెరుగైన వైద్యాన్ని అందించి ఉంటే తన ఆవు మృతి చెందేది కాదని, ఆవు మృతి చెందడం వలన దాదాపు 75 వేల రూపాయలు నష్టపో యానని రైతు చిన్న ఓబులరెడ్డి వాపో యారు. గతంలో 20 19 వరకు ప్రభుత్వం పాడి రైతుల కోసం ఇన్సూరెన్స్ ఉండేదని ప్రస్తుతం ఆ పథకం కూడా పాడి రైతులకు ఆసరాగా లేకుండా నీరుగార్చారని,ప్రభుత్వం తమను ఆదు కోవాలని రైతు కన్నీటి పర్యవంతం అయ్యా రు. మృతి చెందిన ఆవును పశువైద్యా ధికారి చెన్నకేశవులు నాయక్ పరిశీలిం చారు. పశువైద్యాధి కారి మాట్లాడుతూ అనారోగ్యంతో మృతి చెందిన ఆవు వివరాల యొక్క నివేదికను ఉన్నతాధికారులకు పంపుతామని ఆయన తెలిపారు. ఈ కార్య క్రమంలో పశువైద్య శాల సిబ్బంది జగదీష్ పాల్గొన్నారు.

## సత్య కుమార్ గెలుపు చరిత్రలో కీలకమైనది

**– బిజెపి నాయకుడు డోలా రాజారెడ్డి**

ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : ధర్మవరం నియోజకవర్గంలో ఎన్డీఏ కూటమి అభ్యర్థి సత్య కుమార్ యాదవ్ అత్యధిక మెజార్టీతో గెలవడం రాజకీయ చరిత్రలో ఒక మరుపురాని సంఘటన అని, చరిత్రలో ఒక కీలకమైనదిగా బిజెపి నాయకుడు డోల రాజారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు విజయవాడలోని సత్య కుమార్ యాదవ్ స్వగృహంలో వారు స్వయంగా కలిసి, పుష్పగుచ్చాన్ని ఇచ్చి, ప్రత్యేకంగా శుభాకాంక్షలు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ గత ప్రభుత్వంలోనే నియోజకవర్గ ప్రజలు ఎన్నో కష్టాలను ఎదురుకోవడం జరిగిందని, నేడు ఆ సమస్యలకు పరిష్కారం సత్య కుమార్ ద్వారానే జరుగుతుందని తెలిపారు. ఒక బీసీ అభ్యర్థి 56 సంవత్సరాల తర్వాత ధర్మవరంలో ఎమ్మెల్యే కావడం నిజంగా అదృష్టమన్నారు. వారి వెంట ప్రజల సమస్యల కొరకై తాను ఎల్లప్పుడూ ఉంటానని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ధర్మవరం పలువురు బిజెపి నాయకులు పాల్గొన్నారు.



## నీట్ యూజీ 2024 పరీక్ష రద్దు చేయకుంటే

# బిజెపి ప్రజా ప్రతినిధుల ఇళ్లను ముట్టడిస్తాం

**– ప్రగతిశీల విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు మంజుల నరేంద్ర**

ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : నీట్ యూజీ 2024 పరీక్ష రద్దు చేయకుంటే బిజెపి ప్రజా ప్రతినిధుల ఇండ్లను ముట్టడిస్తామని ప్రగతిశీల విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు మంజుల నరేంద్ర పేర్కొన్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద అర్ధనగ్నం నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ నెల 4న విడుదలైన నీట్ యూజీ 2024 ఫలితాలు తప్పుల తడకగా ఉన్నాయి అని, 67మంది విద్యార్థులు ఆల్ ఇండియా ఫస్ట్ ర్యాంకును సాధించారని నేషనల్ ఎలిజిబులిటీ టెస్ట్ (ఎన్.టి.ఎ) ప్రకటించింది అని తెలిపారు. ఇందులో 8 మంది విద్యార్థులు ఒకే సెంటర్కు చెందిన వాళ్లు ఉండడం గమనార్హం అని తెలిపారు. అదేవిధంగా పరీక్షలో కొంతమంది విద్యార్థులు 718, 719 మార్కులు సాధించడం జరిగిందని, నీట్ పరీక్షలో ప్రతి సరైన సమాధానానికి నాలుగు మార్కులు, అదేవిధంగా తప్పుడు సమాధానికి ఒక నెగిటివ్ మార్కింగ్ ఉంటుందని తెలిపారు. 720 పూర్తి మార్కులు సాధించిన విద్యార్థులు 68 మంది ఉన్నప్పుడు దాని తర్వాత వచ్చే ర్యాంకుల విద్యార్థులు వారి పూర్తి స్కోరు ఒక ప్రశ్నకు సమాధానం అసలే ఇవ్వకపోతే 716 మార్కులు సాధించి ఉండాలి. లేదా ఒక ప్రశ్నకు తప్పుడు సమాధానం ఇస్తే 715 మార్కులు వచ్చి ఉండాలి అని తెలిపారు. కానీ తర్వాతి ర్యాంకులలో వచ్చిన విద్యార్థులు 719, 718 మార్కులు సాధించారని ఎన్.టి.ఎ ప్రకటించిన ఫలితాలలో స్పష్టంగా వెల్లడవుతోందని తెలిపారు. అంటే మార్కుల ప్రకటనలో ఎన్.టి.ఎ డొల్లతనాన్ని ప్రత్యక్షంగా తెలియజేస్తుంది అని తెలిపారు. పరీక్ష నిర్వహణ సమయంలో సమయం కోల్పోయిన విద్యార్థులకు గ్రేస్ మార్కులను కల్పిస్తామని, అందుకే 719, 718 మార్కులు కూడా రావచ్చు అని ఎన్.టి.ఎ ప్రకటించింది అని, కానీ దేని ఆధారంగా, ఏ మెథడ్ను ఉపయోగించి గ్రేస్ మార్కులు ఇచ్చారో స్పష్టత లేదు అని మండిపడ్డారు.దేశవ్యాప్తంగా విద్యార్థులు నేడు ఒకే సెంటర్ నుండి 68 మంది టాపర్లు ఎందుకు ఉన్నారు, పాట్నా, గుజరాత్ ఇంకా అనేక ప్రాంతాల్లో పేపర్ లీక్ అయిందని విద్యార్థులు, తల్లిదండ్రులు ఆందోళన కు గురవుతున్న సంబంధిత అధికారులు, ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణం కాదా అని వారు ప్రశ్నించారు. ఇది




భారతదేశంలో జరిగిన అతిపెద్ద పరీక్ష స్కామ్ మారిందని తెలిపారు. ఈ స్కామ్ వల్ల డాక్టర్ చదువుదామనే లక్షలాదిమంది విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకం అయిందని, ఎన్.టి.ఎ నిర్వహించిన అన్ని పరీక్షలు ఇలాగే ఉంటున్నాయి అని మండిపడ్డారు. గత సంవత్సరం సి.యు.ఈ.టి పీ.జీ ప్రవేశాల ప్రక్రియలో కూడా ఎన్.టి.ఎ ఇలానే బాధ్యతారాహిత్యంగా వ్యవహరించడం జరిగిందన్నారు. దేశంలో వివిధ యూనివర్సిటీలకు ఒకే పరీక్ష విధానం పెట్టడం సరైనది కాదన్నారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత వివిధ పరీక్షలను సెంట్రలైజేషన్ చేస్తూ నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్.టి.ఎ)ను తీసుకొని వచ్చిందని, ఇది నూతన జాతీయ విద్యా విధానం-2020 ప్రకారం ప్రవేశ పరీక్షలన్నీ సెంట్రలైజేషన్ చేయడంలో భాగం అని, దీని ద్వారా మారుమూల గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులు పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నా రణి ఆవేదన వ్యక్తం చేశారు. ఇది పూర్తిగా కేంద్ర ప్రభుత్వ వైఫల్యమే నని, దేశవ్యాప్తంగా వస్తున్న విద్యార్థుల ఆందోళనలను దృష్టిలో పెట్టుకొని పరీక్షను వెంటనే రద్దు చేసి, తిరిగి నిర్వహించాలని ప్రగతిశీల విద్యార్థి సంఘం పిఎస్యు రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తోందని తెలిపారు. లేని పక్షంలో నూతనంగా ఎన్నికైన ఆంధ్ర ప్రదేశ్ బిజెపి ఎం.పి, కేంద్ర మంత్రుల ఇండ్లను ముట్టడిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ధర్మవరం పట్టణ అధ్యక్షులు నందకిషోర్, నాయకులు మోహిత్, చంద్ర, రవి, తదితరులు పాల్గొన్నారు.

# హాస్టల్స్‌ను పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి

**– విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించడంలో నిర్లక్ష్యం వద్దు – బీసీ సంక్షేమ శాఖ డిడి కుష్బూ కొఠారి**

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : 13 నుంచి పాఠశాలలు ప్రారంభం కానున్నా యని, లోపు వసతి గృహాల పరిసరాలను, గదులను పరిశుభ్రంగా ఉంచాలని బీసీ సంక్షేమ శాఖ వార్డెన్లు, నాలుగో తరగతి ఉద్యోగులకు జిల్లా బీసీ సంక్షేమ శాఖ డిడి కుష్బూ కొఠారి పిలుపునిచ్చారు. మంగళ వారం నగరంలోని ఉదయం 10.30 గంటల కు ప్రభుత్వ బి.సి. కళాశాల బాలికల హాస్టల్లో, వార్డెన్లు, నాల్గవ తరగతి సిబ్బందితో డిడి సమావేశం నిర్వహించారు. ఈ సం దర్భంగా డిడి మాట్లాడుతూ 13 నుంచి హాస్టళ్లు పునఃప్రారంభం అవుతున్నందున, హాస్టల్ పరిసరాలు, విద్యార్థుల గదులు, నీటి ట్యాంకులు పరిశుభ్రంగా ఉండాలని, పండుగ వాతావరణంలో విద్యార్థులను ఆహ్వానిం చాలని, క్రమం తప్పకుండా విధులకు హాజరు కావాలని, స్థానికంగా నివాసం ఉండాలని, హాస్టల్ రికార్డులను ఎప్పటికప్పు డు పెండింగ్ లేకుండా పూర్తి చేయాలని, విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలన్నారు, వారికి తగిన మౌలిక వసతులు కల్పించాలని సూచించారు. విద్యా పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ఈ వర్షాకాలం సమయంలో హాస్టల్ నందు చెట్లను నాటి పచ్చదనం కల్పిం చి, పిల్లలకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించాలని సూచించారు. నాల్గవ తరగతి సిబ్బంది పట్ల అనుకూలంగా ప్రవర్తించాలని వారి వల్ల హాస్టల్ ఎటువంటి ఆటంకాలు



కలగ కుండా, విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలిగించకుండా మెలగాలని సూచించారు. హాస్టల్ విద్యార్థులను కన్న బిడ్డలవలె చూసుకోవాలని, వారికి ఏవిదమైన ఇబ్బదులు కలగకుండా చూసుకొని వారిని క్షమశిక్షణతో ఎదిగేలా చూడవలసినదిగా సూచించారు. హాస్టల్ నందు కివ తరగతి, 3వ తరగతి విద్యార్థులతో లిట్టిల్ డాక్టర్, లిటిల్ టైలర్, క్లీన్ అండ్ గ్రీన్ కమిటీలను ఏర్పాటు చేసి పిల్లలలో ఏదైనా అస్వస్థత ఉన్నచో వారిని గుర్తించి వసతి గృహ సంక్షేమాధికారులకు తెలియజేసేలా చేయాలని, విద్యార్థుల దుస్తులకు బటన్లు, కుట్లు వుడిపోయిన వారికి వాటిని సరిచేసేలా చూడాలని, హాస్టల్ నందు విద్యార్థులు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచేలా చూడాలని సూచించారు. తల్లిదండ్రుల సమావేశాలు, హెల్త్ చెకప్ సక్రమంగా నిర్వహించాలని, హాస్టల్ నందు ఏదైనా సమస్యలు తలెత్తితే తమ దృష్టికి తీసుకురావలసిందిగా సూచించారు. నాల్గవ తరగతి సిబ్బంది సమయపాలన పాటించాలని, రాత్రిపూట నందు వాచ్మెన్ డ్యూటీలు క్రమబద్ధతిలో చేయాలని విద్యార్థులకు నాణ్యమైన భోజనం ఎప్పటికప్పుడు రుచిగా, వేడిగా అంధించాలని, పిల్లలకు దగ్గరగా వుండి వారిపట్ల ప్రేమగా వ్యవహరించాలసిందిగా సూచించారు. ఈ విద్యాసంవత్సరములో హాస్టల్లను ఏ ఇబ్బందులు కలగకుండా సక్రమంగా నిర్వహించాలని చివరిగా సూచించారు. ఈ సమావేశానికి జిల్లాలోని సహాయ వెనుకబడిన తరగతుల సంక్షేమాధికారులు, కార్యాలయపు సిబ్బంది పాల్గొన్నారు.



## వాసగిరి మణికంఠను మర్యాదపూర్వకంగా కలిసిన వీర మహిళలు

**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** జనసేనాని కొణిదెల పవన్ కళ్యాణ్ సమయ స్ఫూర్తితో ఆంధ్రరాష్ట్రంలో ఎన్‌డిఎ కూటమి అద్భుత విజయం మరియు గుంతకల్లు నియోజకవర్గంలో గుమ్మనూరు జయరాం శాసనసభ్యునిగా మరియు అనంత పార్లమెంట్ అభ్యర్థిగా అంబికా లక్ష్మీనారాయణ అఖండ మెజార్టీతో గెలుపొందిన సందర్భంగా గుంతకల్లు నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయబాధ్యుడు వాసగిరి మణికంఠను వీర మహిళలు సుజాత, ఈరమ్మ, మాధవి, అక్షర తదితరులు వారి స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసి శాలువాతో సత్కరించారు.

## విజయవంతంగా ముగిసిన విలువల బడుల వేసవి శిబిరాలు



**కుందుర్పి, మేజర్ న్యూస్ :** మండలం వ్యాప్తంగా వేసవి సెలవులలో ఎపిసిఎఎస్‌టి సహకారంతో సమాజక్రాంతి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నా విలువల బడులు వేసవి శిబిరాలు నేటితో విజయవంతంగా ముగిసాయి. ఈ సందర్భంగా సమాజక్రాంతి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు ఎస్.కె లెనిన్ బాబు మాట్లాడుతూ ఈ వేసవి శిబిరాలు నడపడానికి సహకరించిన ఎపిసిఎఎస్‌టికి విద్యార్థుల తల్లిదండ్రులకు, విలువల బడులు ఉపాధ్యాయులకు, వాటిని పర్యవేక్షించిన కోఆర్డినేటర్లకు, ట్రస్టు సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యంగా ఈ వేసవి శిబిరాలలో విద్యార్థులలో సృజనాత్మకత, భాషాపరిజ్ఞానం, గణిత పరిజ్ఞానం, నైతికత, పర్యావరణం పట్ల బాధ్యత, సైన్స్ పై అవగాహన కల్పించడం జరిగిందని, అలాగే విద్యార్థులు తమచిట్టి చేతులతో లక్షయాభైవేలకు పైగా విత్తనబంతులను తయారుచేసి వారి చేతులమీదుగా "ప్రపంచ పర్యావరణ దినం" పురస్కరించుకొని జూన్ ఐదవ తేదీన విత్తన బంతులను అన్ని విలువలబడుల విద్యార్థులు నాటారు. మంచి ఫలితాలు రాబట్టారని తెలిపారు.

## అధికారుల పని ఒత్తిడే వలనే జేఎల్ఎంకు హార్ట్ ఎటాక్

### - సిపిఐ మండల కార్యదర్శి గౌస్ పీరు



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** కనేకల్ మండలం మాల్యం గ్రామంలో విద్యుత్ సబ్‌స్టేషన్లు జేఎల్ఎం గా విధులు నిర్వహిస్తున్న జిలాన్ భాష పని ఒత్తిడి వలన అధిక బాధ్యతలు అప్పగించినందున హార్ట్ ఎటాక్ వచ్చిందని సిపిఐ మండల కార్యదర్శి గౌస్ పీర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రెస్ మీట్ విడుదల చేశారు. ఏపీ ఎస్పీడీసీఎల్ కళ్యాణదుర్గం డివిజన్. కనేకల్ సెక్షన్ మాల్యం జెఎల్ఎంగా పనిచేస్తున్నటువంటి జిలాన్ భాషకు హార్ట్ ఎటాక్ రావటంతో అక్కడ పని చేస్తున్నటువంటి తోటి సిబ్బంది కనేకల్ క్రాస్ ఆర్‌డిటి హాస్పిటల్‌కి తీసుకువెళ్లి అడ్మిట్ చేశారు. డాక్టర్ అతనికి కొన్ని పరీక్షలు నిర్వహించి మెరుగైన వైద్యం చేయించాలి. ఇతనికి వెంటనే అనంతపురం సవేరా హాస్పిటల్ లకు తీసుకువెళ్లండి అని డాక్టర్ చెప్పడంతో హుటాహుటిన జిలాన్ భాషకి అంబులెన్స్ లో తీసుకు వెళ్లడం జరిగిందన్నారు. అసలు విషయంలోకి వెళితే జిలాన్ భాష యాడికి మండలం నివాసి 2019లో సచివాలయం గ్రేట్ టు జె ఎల్ ఎం ఉద్యోగం రావడంతో కళ్యాణదుర్గం డివిజన్ కనేకల్ సెక్షన్ మాల్యం గ్రేట్ టు జేఎల్ఎం గా జాయినింగ్ అవడం జరిగింది అన్నారు. మాల్యంతో పాటు ఇంచార్జ్ నాగేపల్లి మరియు తుమ్మిగనూరు అడిషనల్ బాధ్యతలు ఇవ్వడం అధికారులు అధిక పని ఒత్తిడి పెంచి టార్గెట్లు పెట్టి రీచ్ కాకపోతే శాలరీలు నిలిపివేయడం మానసికంగా ఒత్తిడి పెరగడం వల్ల జిలాన్ భాషకి హార్ట్ ఎటాక్ వచ్చిందన్నారు. గ్రేటు జేఎల్ఎం లకు సెలవు దినాలు ఉన్నప్పటికీ అధికారులు సెలవులు ఇవ్వకుండా వారికి మానసికంగా ఇబ్బందులకు గురి చేయడం జరిగిందన్నారు.

## ప్రైవేట్ పాఠశాలల్లో అక్రమ ప్రవేశాలు ఆపాలి

### రాయలసీమ విద్యార్థి యువజన సంఘం డిమాండ్



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** పట్టణంలోని ప్రైవేట్ ఆంగ్ల మాధ్యమ పాఠశాల యాజమాన్యాలు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అక్రమ ప్రవేశాలకు విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నా విద్యాశాఖ అధికారులు పట్టి పట్టనట్లు వ్యవహరిస్తున్నారని, అక్రమ ప్రవేశాలపై సత్వర చర్యలు చేపట్టకపోతే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని రాయలసీమ విద్యార్థి యువజన సంఘం జిల్లా కో కన్వీనర్ భీమేష్, జిల్లా కన్వీనర్ చిరంజీవి హెచ్చరించారు. ఈ సందర్భంగా విద్యార్థి నాయకులు మంగళవారం విలేకరులతో మాట్లాడారు. స్థానిక ఉషోదయ ఆంగ్ల మాధ్యమ పాఠశాల యాజమాన్యం 2023-24 విద్యా సంవత్సరం పూర్తి కాకమునుపే 2024-25 ఏడాదికి సంబంధించి అక్రమ ప్రవేశాలకు విస్తృత ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. నియోజకవర్గ వ్యాప్తంగా గ్రామాల్లో తిరుగుతూ విద్యార్థుల తల్లిదండ్రులను అసత్య ప్రచారాలతో మభ్యపెడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యార్థుల నుంచి అధిక ఫీజులు వసూలు చేస్తూ, పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్, బూట్లు తదితరాలు విద్యాలయాల్లో కొనే విధంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఉషోదయ ఆంగ్ల మాధ్యమ పాఠశాల యాజమాన్యం నియోజకవర్గంలోని వజ్రకరూరు మండలం రాగులపాడు గ్రామంలో అక్రమ ప్రవేశాలపై విస్తృత ప్రచారాన్ని క్షేత్రస్థాయిలో గుర్తించి విద్యాశాఖ అధికారికి ఫిర్యాదు చేసినా కనీసం స్పందించలేదని వాపోయారు. సమాచారాన్ని డివైఇవో దృష్టికి తీసుకెళ్లినా పొంతనలేని సమాధానాలు చెబుతూ తప్పించుకునే ధోరణి ప్రదర్శిస్తున్నారని విమర్శించారు. అక్రమ ప్రవేశాలకు వినియోగిస్తున్న పాఠశాల బస్సులను వెంటనే సీజ్ చేసి యాజమాన్యంపై తక్షణ చర్యలు తీసుకోవాలని విద్యార్థి నాయకులు డిమాండ్ చేశారు. లేదంటే అన్ని విద్యార్థి సంఘాలతో కలిసి జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు.

## చదువులో రాణించిన గిరిజన విద్యార్థినిని సత్కరించిన టిడిపి నాయకులు

### బాగా చదివి గ్రామానికి మంచి పేరు తేవాలి : టిడిపి జిల్లా కార్యదర్శి మల్లికార్జున, ఉపాధ్యక్షుడు పెద్ద తిప్పయ్య



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** చదువులో రాణించిన గిరిజన విద్యార్థినికి మండల కేంద్రంలో టిడిపి కార్యాలయం నందు మంగళవారం సత్కరించారు. తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యదర్శి మల్లికార్జున, ఉపాధ్యక్షుడు పెద్ద తిప్పయ్యల ఆధ్వర్యంలో బాలికకు సత్కరించడం జరిగింది. మండల పరిధిలో తాండ గ్రామానికి చెందిన కవితా బాయి, కుమార్ స్వామిల కూతురు హాసిని పదవ తరగతి పరీక్షలు 577 మార్కులు సాధించడం జరిగింది. ఈ విద్యార్థినికి ఆర్డిటి సంస్థ విజయవాడ చైతన్య కాలేజి నందు ఉచితంగా సీటు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆర్డిటి నుండి ఉచితంగా సీటు సంపాదించడంతో ఆ విద్యార్థినికి నాయకులు ఇరువురు 5000రూపాయలు ఆర్థిక సాయం అందించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ కష్టపడి ఉన్నత చదువులు బాగా చదివి బెలుగుప్ప తాండకు మంచి పేరు తీసుకురావాలని గిరిజన విద్యార్థినికి సూచించారు. ఈ కార్యక్రమంలో బెలుగుప్ప తాండకు మాజీ ఎంపిటిసి లక్ష్మీబాయి, ప్రభాకర్ నాయక్, శీనా నాయక్, చంద్ర నాయక్, విజయ్ నాయక్, లాల్య నాయక్, ప్రవీణ్ నాయక్, ప్రసాద్ నాయక్, రూప్లానాయక్, బాలు నాయక్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## రెండోసారి ఇండియా జట్టుకు ప్రాతినిధ్యం వహించనున్న జయవర్ధన్ చౌదరి




**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** అనంతపురం కు చెందిన పి జయవర్ధన్ చౌదరి మరోసారి ఇండియా జెర్సీ వేయనున్నాడు. ఇప్పటికే 2022 జపాన్ దేశం లోని శిమంటోలో జరిగిన ఆసియా సాఫ్ట్ బాల్ ఛాంపియన్ షిప్ లో పాల్గొని మంచి ప్రతిభ కనపర్చాడు. మళ్లీ ఈ సంవత్సరం చివరిలో జరిగే మరో అంతర్జాతీయ పోటీకి ఆంధ్ర ప్రదేశ్ నుండి సిద్ధం అవుతునట్టు ఏపీ సాఫ్ట్ బాల్ సీఈవో వెంకటేష్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. వెంకటేష్ మాట్లాడుతూ గత సంవత్సరం లో జరిగిన ఆల్ ఇండియా ఇంటర్ జోనల్ టోర్నమెంట్లో, శ్రీనగర్ లో జరిగిన సీనియర్ నేషనల్ ఛాంపియన్ షిప్ లో అద్భుత ప్రదర్శన తో ఆకట్టుకున్నాడని తెలిపారు. జయవర్ధన్ చౌదరి మాట్లాడుతూ సాఫ్ట్ బాల్ పోటీల్లో రాణించడానికి నా తల్లిదండ్రులు సపోర్టు మరువలేనిదన్నారు. వీరితోపాటు సాఫ్ట్బాల్ అసోసియేషన్ ఏపీ సీఈవో వెంకటేష్, సెక్రటరీ నాగేంద్ర ఈ విజయం లో ప్రధాన పాత్ర పోషించారని తెలిపారు. ఆర్ డి టి ఇచ్చిన శిక్షణ నైపుణ్యం ఎంతగానో దోహద పడిందని తెలిపారు. జయవర్ధన్ చౌదరి భారత జట్టులో తిరిగి చోటు సంపాదించినందుకు మిత్రులు బంధువులు సంతోషాన్ని వ్యక్తపరిచారు.

## నేడు ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారం... ప్రత్యక్ష ప్రసారం



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ఎన్డీఏ కూటమి ప్రభుత్వం నుంచి రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారోత్సవాన్ని అన్ని వర్గాల ప్రజలు వీక్షించేందుకు ప్రత్యక్ష ప్రసారాన్ని మండల పరిషత్ కార్యాలయంలో అందుబాటులో ఉంచినట్లు ఎంపీడీవో సుబ్బరాజు ఒక ప్రకటనలో తెలిపారు. ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకార కార్యక్రమానికి సంబంధించి వివరాలను ఉరవకొండ ఎంపీడీవో విలేకరులకు వెల్లడించారు. నేడు (బుధవారం) ఉదయం 11 గంటలకు రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారం ప్రత్యక్ష ప్రసారం అందుబాటులో ఉంటుందన్నారు. ఇందు కోసం మండల పరిషత్ కార్యాలయంలో అవసరమైన అన్ని ఏర్పాట్లు అందుబాటులో ఉంచుతున్నట్లు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకార ప్రసారాన్ని వీక్షించేందుకు మండల వ్యాప్తంగా సర్పంచులు, ఎంపీటీసీలు, మహిళా సంఘాల తో పాటు అన్ని వర్గాల ప్రజలు హాజరు కావాలని ఎంపీడీవో సుబ్బరాజు పిలుపునిచ్చారు.

## చంద్రన్నతోనే సంక్షేమం విభిన్న ప్రతిభావంతుల జిల్లా అధ్యక్షులు అప్పన్నగారి కుమార్



**పామిడి. మేజర్ న్యూస్ :** రాష్ట్రం సంక్షేమం, అభివృద్ధి చెందాలంటే చంద్రబాబునాయుడుతోనే సాధ్యపడుతుం దని విభిన్న ప్రతిభావంతుల జిల్లా అధ్యక్షులు అప్పన్నగారి కుమార్ పేర్కొన్నారు. ఎన్డీయే కూటమి అఖండ విజయం సాధించడంపై నారా చంద్రబాబునాయుడు 12న 4వ సారి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేపట్ట డంతో పామిడి నుంచి పెద్దఎత్తున తెలుగు తమ్ముళ్లు ప్రత్యేక వాహనాలలో బయలుదేరారు. ఎన్టీఆర్ విగ్ర హానికి పూలమాలలు వేసి నివాళు లర్పించి విజయవాడకు పయణమయ్యారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ మాజీ అధ్యక్షులు బొమ్మా మోహన్ కృష్ణ, మాజీ ఎం పీటీసీ నల్లబోతుల శ్రీనివాసులు తదితరులు బయలుదేరారు.



## అధికారుల నిర్లక్ష్యం.. ఆర్టీసీ బస్టాండుకు శాపం

### - కనుమరుగైపోయిన ప్రజా సౌకర్యాలు

### - ప్రయాణికులకు తప్పని తిప్పలు

తాడిపత్రి మేజర్ న్యూస్: ఆర్టీసీ బస్సు ప్రయాణం సురక్షితం అని ప్రచారం చేసే ఆర్టీసీ అధికారులు బస్టాండ్ ఆవరణం ప్రయాణికుల ను భక్షితం చేసేలా తాడిపత్రి బస్టాండ్ తయారైంది. అధికారుల నిర్లక్ష్యంతో బస్టాండ్ ఆవరణం ప్రయాణికులకు శాపంగా మారింది. ఎటువైపు చూసినా అపరిశుభ్రతతో దుర్వాసనతో పరిసర ప్రాంతం ప్రయాణికులను ఇబ్బందులకు గురిచేస్తుంది .చిన్న తేలికపాటి వర్షం వస్తే చాలు బస్టాండ్ ఆవరణ%ీ% రచ్చ రచ్చ గా మారుతుంది.నిలిచిన వర్షపు నీరు వెళ్ళుటకు కాల్వ సౌకర్యం లేక వ్యర్థాలు కలిసి మురుగునీరుగా మారి దుర్వాసన రావడంతో ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సరైన శుభ్రత కు నోచుకొని మూత్ర విసర్జన ప్రాంగణాలు దర్శనమిస్తున్నాయి. పారిశుద్ధ్య లోపం తో బస్టాండ్ ఆవరణంలో అడుగు పెట్టాలంటే ప్రయాణికులు ముక్కు మూసుకోవాల్సిందే. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాలకు కూడలిగా ఉన్న తాడపత్రి బస్టాండ్ ప్రయాణికుల సౌకర్యార్థం అభివృద్ధి పనులు చేపట్టవలసి ఎంతైనా ఉందని చెప్పవచ్చు. బస్సు ప్రయాణం సురక్షితం చెప్పినా అర్థానికి బస్టాండ్ ఆవరణం సురక్షితంగా, శుభ్రంగా ఉండాలని ప్రయాణికులు కోరుకుంటున్నారు. అలాగే బస్టాండ్ ఆవరణంలో ఉన్న దుకాణాల్లో ప్రయాణికులు కొనే వస్తువులు పై వ్యాపారస్తులు అధిక రేట్లు తో విక్రయిస్తున్నట్లు ప్రయాణికుల సమాచారం.

## చంద్రబాబునాయుడు ప్రమాణ స్వీకారానికి తరలిన నందమూరి బాలయ్య



హిందూపురం మేజర్ న్యూస్ :-హిందూపురం నియోజక వర్గం శాసన సభ్యులు నందమూరి బాలకృష్ణ తొ పాటు హిందూపురంలోని టీడీపీ నాయకులు విజయవాడలోని గన్నవరం లోగల కేసరపల్లె కు బయలుదేరి వెళ్లారు.నారాచంద్రబాబు నాయుడు ఏపీ ముఖ్యమంత్రి గా ప్రమాణ స్వీకారం మహోత్సవానికి పలువురు సత్యసాయి జిల్లా నుండి నాయకులు వెళ్లారు. టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీ శ్రేణులు ఆయా నియోజక వర్గ శాసన సభ్యులు ప్రమాణ స్వీకారానికి వెళ్లారు. హిందూపురం బాలయ్య హేట్రిక్ సాధించారు ఆయన 10తేదీ జన్మదినాన్ని ప్రజలతో సంతోషాలతో జరుపుకొన్నారు. ఈ సందర్భంగా బాలకృష్ణ ప్రజలకు అభినందనలు తెలిపారు.

## ఆలయ అభివృద్ధికి విరాళం..



పామిడి, మేజర్ న్యూస్ : పట్టణంలోని కోట వర ఆంజనేయస్వామి దేవాలయం అభివృద్ధికి మంగళవారం రూ. 40వేలు విరాళం అందజేశారు. పట్టణంలోని బొల్లు వెంకటశివారెడ్డి, బొల్లు నారాయణరెడ్డి రూ.40వేలు విరాళం అందజేసి వారి ఆధ్యాత్మిక భక్తిని చాటుకు న్నారు. విరాళం అందజేసినందుకు ఆలయ కమిటీ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

## దరఖాస్తు చేసుకోండి..

పామిడి, మేజర్ న్యూస్ : పట్టణంలోని ఆదర్శ పాఠశాలలో అడ్మిషన్ల కోసం దరఖాస్తు చేసుకోవాలని ఆ పాఠశాల ప్రిన్సిపల్ అరుణ మంగళవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. 7వ తరగతిలో ఒకటి, 8వ తరగతిలో 4, 9వ తరగతిలో ఒక్క అడ్మిషన్లు ఖాళీ ఉన్నాయన్నారు. ఈనెల 12 నుంచి 17వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తు చేసుకున్న వారికి 19వ తేదీన ప్రవేశ పరీక్ష ఉంటుందన్నారు. ఈ సదవకాశాన్ని మండల విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## ఉపాధ్యాయుల కొరత ఉన్న పాఠశాలలకు ఉపాధ్యాయులను సర్దుబాటు చేయాలి

కదిరి, మేజర్ న్యూస్ :ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర వ్యా ప్తంగా పాఠశాలలు ప్రారంభమవుతున్నాయి. గత విద్యా సంవ త్సరంలో 117 జీవో వలన అనేక పాఠశా లలో విద్యార్థులకు వారి నిష్పత్తి ప్రకారం ఉపాధ్యాయుల కొరత వలన విద్యాబోధన అందలేదు, చివరకు ఉపాధ్యాయ సంఘాల ఆందోళన వలన నవంబర్, డిసెంబర్ నెలలో రెండు విడతలలో కొంతవరకు ఉపాధ్యాయులను సర్దుబాటు చేసి నష్ట నివారణ చర్యలు చేపట్టాలని యుటిఎఫ్ సత్యసాయి జిల్లా కార్యదర్శి చెన్నూరు తాహిర్వలి డిమాండ్ చేశారు. ఆయన మాట్లాడుతూ ఐదు నెలల విలువైన బోధన సమయాన్ని విద్యా ర్థులు కోల్పోయారు. ఈ సంవత్సరం ప్రారం భం నుంచి ఏ ఏ పాఠశాలలో అయితే ఉపాధ్యాయుల కొరత ఉన్నదో ఆ పాఠశాలలో ఉపాధ్యాయులను సర్దుబాటు చేసి విద్యా ర్థుల యొక్క విద్యా సంవత్సరం నష్టపో కుండా నివారించాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వ ఉన్నత పాఠ శాల తనకల్లులో తెలుగు-1, హిందీ-1, మరియు వ్యాయామ బోధకులు-1, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గాండ్లపెంట యందు ప్రధానోపా ధ్యాయులు-1, హిందీ-1, ఆంగ్లం-1 ఉపాధ్యాయుల కొరత, గాండ్లపెంట మండలం మలమీద పల్లి



ప్రాథమిక ఉన్నత పాఠశాల యందు గత నాలుగు సంవత్సరా లుగా హిందీ ఉపా ధ్యాయుని కొరత ఏర్పడి ఉన్నదన్నారు. రెక్కమాను నందు ప్రధానోపాధ్యాయుల-1 కొరత, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తవ ళంమర్రి లో జీవశా స్త్ర-1, సాంఘిక శాస్త్ర-1, ఉపాధ్యాయు ల కొరత, జిల్లా పరిష త్ ఉన్నత పాఠశాల పట్నం నందు సాంఘిక శాస్త్ర-1 ఉపాధ్యా యుల కొరత, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మిట్టపల్లి నందు హిందీ-1 ఉపాధ్యాయుని కొరత పురపాలక ఉన్నత పాఠశాల రివర్స్ కాలనీ యందు తెలుగు-3, హిందీ -1 , ఆంగ్లం -1,గణితం -2, జీవ శాస్త్రం -2 , సాంఘిక శాస్త్రం-1 వ్యాయామ ఉపాధ్యాయులు-1కొరత, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బొంతలపల్లి , పట్నం, నల్లచెరువు లలో సాంఘిక శాస్త్ర బోధకుల కొరత ఏర్పడి ఉన్నదని ఆయా పాఠశాలలకు ఉపాధ్యాయులకు సర్దుబాటు చేయాలని కోరారు.

## న్యాక్ ప్రివ్యూ కమిటీ సందర్శన

తాడిపత్రి మేజర్ న్యూస్ : తాడిపత్రి పట్టణ పరిధిలోని ఆటోనగర్ లో ఉన్నా ప్రభుత్వ డిగ్రీ కళాశాలను విద్యాశాఖ కమిషనర్ ఆదేశాల మేరకు న్యాక్ ప్రివ్యూ కమిటీ మంగళవారం సందర్శించడం జరిగింది. దీనికి కమిటీ మెంబర్లుగా కళాశాల విద్యా శాఖ నుండి డాక్టర్ కె. విజయబాబు, డాక్టర్ జాన్ కిరణ్ , ఈ. వరప్రసాద్ త్రిసభ్య కమిటీగా వ్యవహరించారు. ఈ కమిటీ కళాశాలలోని విభాగాలను సందర్శించి రికార్డులను పరిశీలించారు. కళాశాల పరిసరాలను ల్యాబ్ లను సందర్శించడం జరిగింది. అనంతరం ప్రిన్సిపల్ ఛాంబర్ నందు అధ్యాపకులకు మీటింగ్ ఏర్పాటు చేసి న్యాక్ లో భాగంగా నాణ్యమైన విద్యను విద్యార్థులకు అందించడం, న్యాక్ రికార్డులు తయారు చేయడంలో తగిన సూచనలను అధ్యాపకులకు తెలియజేశారు. ఈ



కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి. విజయలక్ష్మి, న్యాక్ కో-ఆర్డినేటర్ సి. అన్నపూర్ణ కోఆర్డినేటర్ డాక్టర్ ఎన్. విశ్వాస రావు, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## ప్రమాణ స్వీకారోత్సవానికి తరలిన జనసేన, టిడిపి నేతలు

### - జెండా ఊపి ప్రారంభించిన లాల్ స్వామి వల్లంశెట్టి రమణ

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : విజయవాడలో బుధవారం ఉదయం కూటమి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ప్రమాణ స్వీకారోత్సవానికి అనంతపురం నారాయణపురంకు చెందిన జనసేన టిడిపి నాయకులు తరలి వెళ్లారు. జనసేన నగర కార్యదర్శిలు లాల్ స్వామి, వల్లం శెట్టి రమణ లు జెండా ఊపి ప్రారంభించారు. ఎన్నో రోజులుగా ఎదురుచూసిన శుభదినం నేడు సాకారం కాబోతోందని హర్షం వ్యక్తం చేశారు. అధినేత పవన్ కళ్యాణ్ నాయకత్వం వర్ధిల్లాలని పెద్ద పెట్టున నినాదాలు చేశారు. కార్యక్రమంలో జనసేన నగర కార్యదర్శిలు వల్లంశెట్టి రమణ, లాల్ స్వామి, అరటికాయల రామాంజి, టీ స్టాల్ రంగస్వామి, అరటికాయల లక్ష్మీనారాయణ, టిడిపి నాయకురాలు



వెంకటలక్ష్మి, వరాలమ్మ, జనసేన వీర మహిళలు అనసూయమ్మ, సరితమ్మ, జయమ్మ, తార తదితరులు పాల్గొన్నారు.

## అనుమతులు లేని వాహనాలపై రవాణాశాఖ కొరడా!!

### - మూడు బస్సులు రెండు టిప్పర్లు సీజ్ చేసిన ఆర్టీఏ అధికారులు



తాడిపత్రి మేజర్ న్యూస్: అనుమతులు లేని పలు వాహనాలపై రవాణా శాఖ కొరడా రులిపింది. మూడు బస్సులు రెండు టిప్పర్లు సీజ్ చేసిన తాడిపత్రి రవాణా శాఖ అధికారులు మంగళవారం సీజ్ చేశారు. అనుమతులు లేని వాహనాలను సీజ్ చేసినట్లు రవాణా శాఖ అధికారులు ఆర్టీవో శ్రీనివాసులు తెలిపారు. ఈ సందర్భంగా పాత్రికేయుల సమావేశంలో రవాణాశాఖ అధికారి శ్రీనివాసులు మాట్లాడుతూ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు అర్జస్ స్టీల్ ప్లాంట్ దగ్గర పలు వాహనాలను తనిఖీ చేసి సరియైన పత్రాలు లేని వాహనాలను సీజ్ చేయడం జరిగిందన్నారు. అలాగే నంబర్ ప్లేట్లు లేని వాహనాలను సైతం స్పెషల్ డ్రైవ్ ద్వారా గుర్తించి చర్యలు తీసుకుంటామని తెలిపారు. సీజ్ చేసిన వాహనాలు మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి అనుచరులవి కావడం విశేషం.

## క్రూరత్వంతో కుక్కలపై దాడి..

### - టూ టౌన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన స్థానికులు...

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : జంతు ప్రేమికులకు ఎంతో చక్కటి సావాసాలు కుక్కలు. కొందరు వేలాది రూపాయలు వ్యయం చేసి మంచి బ్రీడ్ కుక్కలను కొనుగోలు చేసి వాటిని ఎంతో ప్రేమగా చూసుకుంటారు. మరికొందరు వీధి కుక్కలు అయినప్పటికీ క్రమం తప్పకుండా ఆహారం అందిస్తూ వాటిపై అభిమానం చూపిస్తుం టారు. ఈ విధంగానే అనంతపురం సాయి నగర్ అంబేద్కర్ భవన్ సమీపంలోని ఓ ఉద్యోగి వీధి కుక్కలకు రోజు ఆహారం పెడుతూ ఉండేవారు. ఓ కుక్కకు నడుములు విరిగిపోవడంతో మదనపల్లికి తీసుకెళ్లి రూ. 30 వేలు ఖర్చు చేసి రెండు రాడ్లు వేయించుకొని వచ్చాడు. అంబేద్కర్ భవన్ వద్దనున్న ఆదరణ కుటీర అపార్ట్మెంట్లో నివాసం ఉంటున్న జాకీర్ అనే వ్యక్తి ఓ రోజు వీధి కుక్క కాలుపై కారు పోనిచాడు. దీంతో ఆ ఉద్యోగికి జాకీర్ కు స్వల్ప వాగ్వాదం జరిగింది. ఆ తర్వాత ఏమైందో ఏమో తెలియదు కానీ కోపోద్రేక్తుడై అతి క్రూరత్వంతో వీధి కుక్కలపై దాడికి తెగబడ్డాడు. దీంతో ఓ పశువైద్యుడు, కుక్కలకు అన్నం పెట్టే ఆ ఉద్యోగి, స్థానికులు టూ టౌన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. కుక్కలపై అనవసరంగా దాడి చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని జంతు ప్రేమికులు కోరుతున్నారు.